





# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 16-04-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 184 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# ఫోన్ చేస్తే 3 గంటల్లోగా బెడ్ కేటాయించాలి

- రోజుకు 6 లక్షల వాక్సిన్లు ఇచ్చే లక్ష్యంతో పని చేయాలి
- కోవిడ్ నివారణ, కరోనా వాక్సినేషన్‌పై సీఎం జగన్ సమీక్ష



అమరావతి: బుధవారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 6.21 లక్షల వ్యాక్సిన్లు ఇచ్చామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, పీహెచ్‌సీల సిబ్బంది అందరూ సమష్టిగా పని చేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. రోజుకు 6 లక్షల వాక్సిన్లు ఇవ్వాలన్న లక్ష్యాన్ని సాధించామని, ఇక ముందు కూడా అలాగే చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం వాక్సిన్లు లేనందున వాటి కోసం లేఖ రాయమని అధికారులకు సూచించారు. అవసరం అనుకుంటే తాను కూడా లేఖ రాస్తానని చెప్పారు. కోవిడ్ నివారణ, కరోనా వాక్సిన్‌పై క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ ఉన్నతస్థాయి సమీక్ష జరిపారు.

**104 కాల్ సెంటర్‌కు మరింత ప్రాచుర్యం:**

ఇవాళ్టి నుంచి 104 కాల్ సెంటర్‌పై పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహించాలి. ఎవరికైనా చికిత్స, బెడ్ కావాలంటే ఆ కాల్ సెంటర్ ద్వారా సేవలందించాలి. హోం ఐసోలేషన్, కోవిడ్ కేర్ సెంటర్ లేదా ఆస్పత్రిలో చేర్చడానికి వైద్యుల సూచనల మేరకు సేవలందించాలి. అంబులెన్సు సదుపాయం ఏర్పాటు చేయడంతో పాటు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల సహాయంతో రోగికి వేగంగా వైద్య సేవలందించాలి. హోం ఐసోలేషన్‌లో కూడా వారిని ఫాలో అప్ చేయాలి. రోగి ఫోన్ చేసిన 3 గంటల్లోగా ఆస్పత్రిలో బెడ్ సమకూర్చాలి.

104 నెంబరు కోవిడ్ సేవల కోసం, 1902 నెంబరు గ్రీవెన్సుల కోసం కేటాయించండి. ఈ రెండింటినీ విస్తృతంగా ప్రచారం చేయండి. కోవిడ్‌కు సంబంధించిన ఏ సందేహం ఉన్నా 104కు ఫోన్ చేయాలని బాగా ప్రచారం చేయండి. దీన్ని కూడా ఇవాళ్టి నుంచి ప్రచారంలో చేర్చండి. అందుకు అవసరమైన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను బస్టాండ్ వంటి పబ్లిక్ ప్లేసెస్‌లో పెద్ద ఎత్తున ఏర్పాటు చేయండి. కోవిడ్ పరీక్ష మొదలు.. వైద్యం, ఆస్పత్రులలో మెడిసిన్, శానిటేషన్, క్వాలిటీ ఆఫ్ ఫుడ్ వరకు.. ఏ మాత్రం రాజీ పడొద్దు. ఎక్కడా రోగులు ఇబ్బంది పడకుండా చూడాలి.

**ఛార్జీలపై దృష్టి పెట్టండి:**

ఒకవేళ రోగి ప్రైవేటు ఆస్పత్రిలో చేరాలనుకుంటే, ఎక్కువ ఛార్జీలు వసూలు చేయకుండా, వాటిని కూడా స్పష్టంగా నిర్దేశించండి. రోగులకు ఎక్కడా బెడ్ల కొరత ఉండకూడదు. అందువల్ల ఆరోగ్యశ్రీ జాబితాలో ఉన్న తరువాయి 2లో..

# 'పవన్ కళ్యాణ్ నటుడు, చంద్రబాబు సహజ నటుడు'

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి**



తాడేపల్లి: 'పవన్ కళ్యాణ్ నటుడు.. చంద్రబాబు రాజకీయాల్లో సహజ నటుడు' అని ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. తిరుపతి ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన.. టీడీపీ, బీజేపీ అసత్య ఆరోపణలు చేస్తున్నాయని మండి పడ్డారు. గత ఎన్నికల్లోనే ప్రజలు ఈ రెండు పార్టీలను ఛీ కొట్టినా వారిలో మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశామన్నది ఆ పార్టీ నేతలు చెప్పలేకపోతున్నారని ధ్వజమెత్తారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేకే, ప్రతిపక్షాలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని చురక లంటించారు.

కరోనా విపత్కర పరిస్థితుల్లో తమ ప్రభుత్వం, ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిందని సజ్జల పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందాల్సిన సొమ్మును నేరుగా వారి ఖాతాలోకే జమ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు చేసిన రాళ్లదాడి హైడ్రామాను ప్రజలు గమనించారన్నారు. 'టీడీపీ పనై పోయింది' అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడే స్వయంగా చెప్తున్నారని విమర్శించారు. లోకేష్ దెబ్బకు టీడీపీ దివాళా తీసిందని ఆ పార్టీ నేతలే అంటున్నారని, దీన్నిబట్టి ఆ పార్టీ నేతలకి టీడీపీ పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో తెలిసిపోతుందన్నారు.

# పరిషత్ ఎన్నికలపై విచారణ వాయిదా

అమరావతి : రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల అంశంపై దాఖలపై పిటిషన్లపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఎస్ఈసీ జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ తెదేపా నేత వర్ల రామయ్య తదితరులు దాఖలు చేసిన పిటిషన్లపై సింగిల్ జడ్జి విచారణ జరిపి ఎన్నికలు నిలిపివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేయగా.. ప్రభుత్వం డివిజన్ బెంచ్‌కు అప్పీల్‌కు వెళ్లింది. డివిజన్ బెంచ్ విచారణ జరిపి పరిషత్ ఎన్నికల పోలింగ్‌కు అనుమతిస్తూ ఓట్ల లెక్కింపును నిలిపివేసింది. దీనిపై సింగిల్ జడ్జి వద్ద పూర్తిస్థాయి విచారణ జరపాల్సిన అవసరముందని డివిజన్ బెంచ్ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో పిటిషన్లు విచారణకు రావడంతో అందరి వాదనలు ఈనెల 19న వింటామని పేర్కొంటూ విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

## పెందుర్తి మండలం జుత్తాడ గ్రామంలో

# ఆరుగురు హత్య

**పాత కక్షలే హత్యకు దారి తీసివుంటాయని భావిస్తున్న పోలీసులు**





నిందితుడు బత్తిన అప్పలరాజు

ఇల్లంతా రక్తపు మడుగు.. చెల్లచెదురుగా పడి ఉన్న మృతదేహాలు.. ఆ ప్రాంతమంతా భీతావహ వాతావరణం. పెద్దలు మొదలకుని పసికందు వరకు కనికరం లేకుండా అత్యంత పాశవికంగా హతమార్చాడు. కాళ్లూ చేతులు ఎక్కడ పడితే అక్కడ నరికేశాడు. మాటు వేసి ఇంట్లోకి చొరబడిన ఆగంతకుడు పదునైన ఆయుధంతో నరమేధం సృష్టించాడు. ఒకే కుటుంబంలో ఆరుగురిని హత్య చేశాడు. వార్త 3లో

# మధురవాడలో విషాదం

- అగ్నికి ఆహుతైన ఎన్ ఆర్ ఐ కుటుంబం
- ఒకే కుటుంబానికి చెందిన 4గురు మృతి
- పెద్ద కుమారుడిపై పలు అనుమానాలు
- హత్య ..అత్మహత్య అన్న కోణాల్లో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.....
- ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన ఫోరెన్సిక్ నిపుణులు, పోలీసులు..



వార్త 2లో

# వ్యాక్సినేషన్ పై వాలంటీర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలి

**కోవిడ్ సమయంలో విశేషమైన సేవలందించారు**

**కోవిడ్ సమయంలో ఏపీ ఒక రోల్ మోడల్ గా నిలిచింది**

**జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్**



విశాఖపట్నం : కోవిడ్ సమయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ వెల్లడించారు. గురువారం యలమంచిలి శాసన సభ నియోజక వర్గం యలమంచిలి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ వాలంటీర్ల సేవా పురస్కార్ ఉత్సవ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నట్లు పేర్కొన్నారు. కుల, మతాలకు అతీతంగా అర్హులందరికీ తరువాయి 2లో..

## మేధోహక్కుల పరిరక్షణతో

# జ్ఞాన సమాజాన్ని నిర్మించాలి

**- ఐపిఆర్ చట్టాలపై అవగాహన అవసరం**

**వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**




ఆంధ్రవిశ్వవిద్యాలయం : మేధోహక్కుల పరిరక్షణతో జ్ఞాన సమాజాన్ని నిర్మించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులతో ఆయన సమావేశమయ్యారు. విశ్వవిద్యాలయం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు నూతన ఆవిష్కరణలు జరిపి మేధోహక్కులను ధరఖాస్తు చేయాలన్నారు. ఈ దిశగా వీరికి అవసరమైన సంపూర్ణ సహకారాన్ని వర్సిటీ పరంగా అందించడం జరుగుతుందన్నారు. వర్సిటీలో నెలకొల్పిన ఐపిఆర్ చెయిర్ దీనికి ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.

ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ ఐపిఆర్‌కు పొందడం, మేధో హక్కులను పరిరక్షించడం, వాణిజ్య పరంగా మలచడం ఎంతో అవసరమన్నారు. నత్యవ, నూతనత్వం, తరువాయి 2లో..




# దేశానికే ఆదర్శం వాలంటీర్ల వ్యవస్థ

## - రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారామ్



శ్రీకాకుళం : దేశంలోనే ఆదర్శం వాలంటీర్ల వ్యవస్థ అని, అటువంటి వ్యవస్థ మన రాష్ట్రంలో ఉండటం గర్వకారణమని శాసనసభాపతి తమ్మినేని సీతారామ్ పేర్కొన్నారు. గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాల కార్యక్రమం గురువారం ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారామ్ ముఖ్యఅతిథిగా, రాష్ట్ర పశుసంవర్ధక మరియు మత్స్య శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు అతిథిగా హాజరై ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్కుమార్, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభాపతి మాట్లాడుతూ ప్రభుత్వం నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలంటే ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ముఖ్యమంత్రి వాలంటీర్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారని చెప్పారు. గ్రామస్వరాజ్యం రావాలంటే గ్రామాలు బాగుపడాలని , అందుకు గ్రామస్థాయిలో పరిపాలన అత్యద్భుతంగా ఉండాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి వాలంటీర్ వ్యవస్థను వచ్చిందని చెప్పారు. వాలంటీర్ల వ్యవస్థ వలన ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరింత చేరువయ్యాయని చెప్పారు. మన వాలంటీర్ వ్యవస్థను వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఆదర్శంగా తీసుకుంటున్నారని అన్నారు. గతంలో ప్రతీ చిన్న ప్రభుత్వ పనులకు కాళ్లు అరిగేలా తిరిగినా, పనులు జరిగేవి కావని, ప్రస్తుతం వాలంటీర్ వ్యవస్థ సామాన్యులకి అందుబాటులోకి రావడంతో వాలంటీర్లు బాధ్యతగా అర్హులైన ప్రతీ ఇంటికి వెళ్లి అందించే పనిలో ఉన్నారని, ఆ భాగ్యం వాలంటీర్లకు మాత్రమే కలిగిందని అన్నారు. కరోనా సమయంలో ప్రతీ ఇంటికి ఆత్మ బంధువుగా వాలంటీర్లు నిలిచారని కొనియాడారు. ప్రతీ నెలా ట%శీ%చన్ గా టెన్షన్ లేకుండా పెన్షన్ అందించే వ్యవస్థ వలంటీర్లదని సభాపతి వివరించారు. గత రెండేళ్ల ముఖ్యమంత్రి పాలనలో వాలంటీర్ల వ్యవస్థ ఒక గొప్ప కార్యక్రమం అని, ఇదొక మహత్తర ఘట్టం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి కొన్ని నిర్ణయాలకు కట్టుబడిన మానవతావాది, అడుగడుగునా, అణువణువునా విలువలు విశ్వసనీయత కలిగిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశలు, ఆశయాలు, అంచనాలతో ప్రారంభించిన గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థ, దీన్ని మరింత ప్రజలకు చేయాలని చెప్పారు. అనంతరం సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలను ప్రభుత్వమే నేరుగా గుర్తించి ఇస్తుందని, వీటిలో ఏ రాజకీయ ప్రలోభాలు లేవని అన్నారు. అవార్డులు పొందిన వాలంటీర్లు అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో కూడా ప్రతి ఒక్క వాలంటీర్ ఒక వజ్రంలా, రత్నంలా తయారవ్వాలని సభాపతి కోరారు.

రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా. సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ 2017లోనే వాలంటీర్ల వ్యవస్థను తీసుకొస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తుచేసారు. ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే నవరత్నాల పథకాలు కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ఈ వాలంటీర్ వ్యవస్థ ద్వారానే అందిస్తామని ఆరోజు చెప్పారని, చెప్పినట్టుగానే ప్రభుత్వం రాగానే వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారని చెప్పారు. దానికి అనుగుణంగానే సచివాలయ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకున్నామని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించుకోబోతున్నట్లు తెలిపారు. వీటికి అనుసంధానంగా రైతు భరోసా కేంద్రాలను సైతం ఏర్పాటు చేసుకుంటున్నామని, గ్రామీణ వాణిజ్య కేంద్రాలుగా ఈ రైతు భరోసా కేంద్రాలు రూపుదిద్దుకుంటున్నాయని చెప్పారు. ప్రతి రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానముగా గోడౌన్ లు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను అందులో నిలువ చేసుకునేలా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే గ్రామంలోని చిరు రైతులు పండించే ఆహార పంటలను ఆయా గ్రామాల్లోనే అమ్ముకునే విధంగా జనతా బజార్ లను కూడా త్వరలో ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. వీటితో పాటు ప్రతి గ్రామంలో ఒక కోఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి అమూల్ పాలను కూడా అనుసంధానం చేయబోతున్నామని తెలిపారు. ఇవన్నీ పూర్తయితే మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఏర్పడినట్లేనని మంత్రి వివరించారు. మన ముఖ్యమంత్రి వాలంటీర్ల వ్యవస్థ మీద చాలా ఆశలు పెట్టుకున్నారని, ప్రభుత్వ విధానాలను నేరుగా ప్రజలకు చేర్చే బాధ్యతలను వాలంటీర్లపై ఉంచారని, కాబట్టి నిజాయితితో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ రోజు మీకు ఇస్తున్న సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలను పొందిన వాలంటీర్లు అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో కూడా ప్రతి ఒక్క వాలంటీర్ ఒక వజ్రంలా, రత్నంలా తయారు కావాలని మంత్రి ఆకాంక్షించారు.

సంయుక్త కలెక్టర్ డా కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో స్వచ్ఛంద ప్రజాసేవలో నిమగ్నమై పనిచేస్తున్న 15300 మందికి 261 కోట్ల ఉగాది పురస్కారాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ పురష్కారాలు శతశాతం వాలంటీర్లు సన్మానానికి, సత్కారానికి అర్హులని అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేస్తూ ఉన్నారని, వాలంటీర్ వ్యవస్థ ఏర్పడిన తరువాత బాగా పనిచేసినవారికి ప్రభుత్వం గుర్తించి సేవావజ్ర,సేవామిత్ర పత్రాలతో పాటు మెడల్, నగదు పురస్కారం ప్రధానం చేస్తున్నట్లు గుర్తుచేసారు. కరోనా సమయంలో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సమాచారం క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించిన వ్యవస్థ వాలంటీర్లు అని కొనియాడారు

ఈ కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ,జి ల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు చిరంజీవినాగ్, నియోజకవర్గ ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు సంబంధిత అధికారులు కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడలో విషాదం







మధురవాడ : విశాఖలో సంచలనం రేకెత్తించిన అగ్నిప్రమాదం మధురవాడ లో పెను విషాదాన్ని నింపింది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అగ్నికి ఆహుతయ్యారు.మిథిలాపూరి వుడా కాలనీ లో ఆదిత్య పుర్చ్యున్ అపార్ట్మెంట్ 505 ఫ్లాట్ లో అనుమానాస్పద స్థితిలో ఒకే కుటుంబానికి చెందిన 4 గురు మృతి చెందడంతో స్థానికంగా కలకలం రేగింది. స్థానికులు, పోలీసులు అందించిన వివరాలు ప్రకారం విజయనగరం జిల్లా గుంట్యాడకు చెందిన సుంకర బంగారునాయుడు (50) కుటుంబం విదేశాల్లోని బహ్రెయిన్లో స్థిరపడింది, నాలుగేళ్ల క్రితం తిరిగి విశాఖపట్టనానికి వచ్చారు అయితే గత 8 నెలలుగా మహా విశాఖ 8 వ వార్డ్ పరిధి ఆదిత్య ఫార్చున్ టవర్లో ఫ్లాట్ నెంబర్ 505లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. గురువారం తెల్లవారుజామున ఇంటి నుండి పెద్ద ఎత్తున పొగలు, మంటలు కనిపించడంతో మిగతా ఫ్లాట్స్ వారు భయభ్రాంతులకు గురై పీఎంపాలెం పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేశారు కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇంట్లో ఉన్నసుంకర బంగారునాయుడు (50), డాక్టర్ నిర్మల (44), దీపక్ (21), కశ్యప్ (19) నలుగురు వ్యక్తులు సజీవ దహనమయ్యారు, విశాఖ నగర పోలీస్ కమీషనర్ మ

నీష్ కుమార్ సిన్హా ఘటన స్థలాన్ని పరిశీలించారు,ఇంటిలోని వస్తువులు పై రక్తపు మరకలు ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తం చేసారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిందా.. లేదంటే వారే ఆత్మహత్య చేసుకున్నారా ఇలా అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అపార్ట్మెంట్ చట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు విచారణ చేస్తున్నారు...ఘటనపై పీఎంపాలెం సిఐ రవికుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ ఉత్సవాలకు హుండీ ఆదాయం రూ.10,10,669 లు



భీమునిపట్నం : భీమిలి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ ఉత్సవాలు సందర్భంగా ఎండోమేంట్ కార్యనిర్వహణాకారి కీర్తి శ్రీనివాసరావు ఆలయ పూజారులు చౌదరి సత్యరాజు, వెంకటేష్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో హుండిలలో ఉన్న నగదు ను తీసి లెక్కించారు. ఈ సంవత్సరం రూ.10,10,669/- లు ఆదాయం వచ్చినది. ఇందులో టికెట్ల ద్వారా రూ.6,22,270/- హుండీలు ద్వారా రూ 3,88,399/- లు ఆదాయం వచ్చింది.2019 వ సంవత్సరం లో టికెట్ల ద్వారా రూ.6,11,840/- లు, హుండీలు ద్వారా రూ 4,37,256/- లు వెరసి రూ 10,49,096/- లు వచ్చినది. గత జాతర తో పోలిస్తే కరోనా కారణంగా ఈ సంవత్సరం రూ. 38,427/- లు ఆదాయం తగ్గినది. కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా అన్నిరకములా పూర్తి సహాయ సహకారాలు అందించి న పోలీస్ డిపార్ట్ మెంట్ కు, ఉత్సవ కమిటీ కి, మీడియా సో ద ర ు ల క ు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఎం శ్రీదర్, సిబ్బంది రాజు ,ఉత్సవ కమిటీ కార్యదర్శి అప్పికొండ.అప్పలనాయుడు, కోశాధికారి ఎచ్చెర్ల.హరి, ఆర్గనైజర్ కార్యదర్శి డింగి.దుర్గరెడ్డి, కో ఆర్డినేటర్ ,కొండ్రు రామ సూరప్పడు , సభ్యులు. గంటా.నూకరాజు, ఎం. లక్ష్మణ రావు, పి.యోగి, కొక్కిరి అప్పన్న , కె కామేష్ , ఎల్లా జీ, తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# ఫోన్ చేస్తే 3 గంటల్లోగా బెడ్ కేటాయించాలి

ఆస్పత్రులతో పాటు, ప్రైవేటు ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్న బెడ్ల వివరాలు కూడా అధికారుల దగ్గర ఉండాలి. ఆస్పత్రులలో చికిత్స ఫీజులు, ఛార్జీలకు సంబంధించిన వివరాలను రోగులకు అర్థమయ్యేలా ప్రదర్శించాలి. అలాగే బోర్డులపై ప్రదర్శించిన దాని కంటే ఎక్కువ వసూలు చేస్తే, ఎవరికి ఫిర్యాదు చేయాలో కూడా ప్రజలకు (రోగులకు) తెలిసేలా అన్ని వివరాలు ప్రదర్శించాలి. ఎక్కడా రోగి దోపిడికి గురి కాకుండా ఉండేలా.. అవసరమైన ఔషథాలు, ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్ల రేట్లు కూడా స్పష్టంగా ప్రదర్శించాలి. ఎక్కడైనా అధిక ఫీజులు, ఛార్జీలు వసూలు చేస్తే, కఠిన చర్యలు తీసుకోవాలి.

**ఆ మూడింటిపై ప్రత్యేక శ్రద్ధ**

ఆస్పత్రి కేర్, శానిటేషన్, నాణ్యమైన ఆహారం.. ఈ మూడు ప్రమాణాలు కోవిడ్ ఆస్పత్రులతో సహా, అన్ని ఆస్పత్రులలో ఉండేలా చూడాలి. క్వాలిటీ ఆఫ్ మెడికేషన్తో పాటు, సమయానికి మందులు అందించడం అన్నది కూడా చాలా ముఖ్యం. అన్ని ఆస్పత్రులలో ఇవన్నీ పర్ఫెక్ట్గా జరగాలి. అందుకోసం ఆస్పత్రులలో వాటిని పరిశీలించడానికి గతంలో మాదిరిగా కొందరు అధికారులకు బాధ్యతలు అప్పగించాలి. జిల్లాలలో కూడా ఆ ఏర్పాటు జరగాలి.

**టెస్టింగ్ ముఖ్యం**

టెస్టింగ్ చాలా ముఖ్యం. కోవిడ్ పేషెంట్ ప్రైమరీ కాంటాక్టులందరికీ పరీక్షలు చేయాలి. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)లో కూడా పరీక్షలు చేయాలి. పరీక్ష చేయించాలనుకున్న ఎవరైనా వెళ్లి, దాన్ని చేసుకునే విధంగా ప్రతి పీహెచ్సీలో తగిన ఏర్పాటు చేయాలి. ఇంకా 104కు ఎవరైనా ఫోన్ చేసి, తాము పరీక్ష చేయించుకోవాలని అనుకుంటున్నామని చెబితే, వారు ఎక్కడికి పోవాలన్నది గైడ్ చేయాలి. అందువల్ల పీహెచ్సీ, సబ్ సెంటర్ లేదా విలేజ్ క్లినిక్.. ఎక్కడైనా సరే పరీక్ష (అది కావాలని కోరుకునే వారికి.. తమకు కోవిడ్ వచ్చిందని భావించే వారికి) చేయించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలి.

వాక్సినేషన్జి

మన ఫోకస్ ఏరియా వాక్సినేషన్. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియ ముగించాలి. ఒక పద్ధతి ప్రకారం, ప్రణాళికా బద్దంగా చేయాలి. రాష్ట్రంలో 45 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ వేయాలి. వాక్సిన్ వేయడం మనకు చాలా ముఖ్యం. హెల్త్కేర్ వర్కర్లు, ఫ్రంట్లైన్ వర్కర్లందరికీ తప్పనిసరిగా వాక్సిన్ వేయాలి. ఒక్కరు కూడా మిగలొద్దు. మనం పెట్టుకున్న లక్ష్యానికి అనుగుణంగా, కచ్చితంగా ఇంకా కొన్ని రోజులు రోజుకు 6 లక్షల వాక్సిన్లు వేయాలి.

హెూం క్వారంటైన్

హెూం క్వారంటైన్లో ఉన్న వాళ్లు కచ్చితంగా ఇళ్లలోనే ఉండేలా, రెగ్యులర్గా మానిటర్ చేయాలి. అందుకు తగిన ప్రొటోకాల్ రూపొందించుకోండి. తరుచూ సందర్శించడం వంటివి చేయాలి. అదే విధంగా వారికి ఏడు రకాల ట్యాబ్లెట్లు, క్యాప్సుల్స్తో కూడిన కోవిడ్ కిట్ తప్పనిసరిగా అందించాలి.

ఆక్సిజన్ సరఫరా

ఆస్పత్రుల్లో ఆక్సిజన్ సరఫరా పూర్తి స్థాయిలో ఉండాలి. విశాఖలో ప్రొడక్షన్ సెంటర్ నుంచి పూర్తి స్థాయిలో ఉత్పత్తి జరిగేలా చూసి, దాన్ని అన్ని 108 ఆస్పత్రుల్లో తగినంత ఆక్సిజన్ ఉండేలా చూడండి. అదే విధంగా రెమ్డెస్విర్ ఇంజక్షన్లు. రోగులకు అవసరమైన ఇంజక్షన్లు అన్ని చోట్ల అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. ఇంజక్షన్ లేకుండా ఏ ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా చూడాలి అని సీఎం జగన్ ఆదేశించారు.

అందుబాటులో 15,669 బెడ్లు

రాష్ట్రంలో పాజిటివిటీ రేటు ఇప్పుడు 6.03 శాతం ఉందని సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. కోవిడ్ చికిత్స కోసం రాష్ట్రంలో 108 ఆస్పత్రులు వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఉండగా వాటిలో 15,669 బెడ్లు అందుబాటులో ఉన్నాయని, వాటిలో ఇప్పుడు 4,889 బెడ్లు ఆక్యుపైడ్ కాగా, 1,987 వెంటిలేటర్లు కూడా అందుబాటులో ఉన్నాయని, నిన్నటి (బుధవారం) వరకు మొత్తం 22,637 మంది హెూం ఐసొలేషన్లో ఉన్నారని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వివరించారు.

డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని, డీజీపీ గౌతమ్ సవాంగ్, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్కుమార్ సింఘాల్, కుటుంబ సంక్షేమ కమిషనర్ కాటమనేని భాస్కర్, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.రవిచంద్ర, ఉన్నత విద్యా శాఖ స్పెషల్ సీఎస్ సతీష్చంద్ర, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి వి.ఉషారాణి, పాఠశాల విద్య శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఆరోగ్యశ్రీ సీఈఓ డాక్టర్ ఎ.మల్లికార్జున్తో పాటు, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

# మేధోహక్కుల పరిరక్షణతో జ్ఞాన సమాజాన్ని నిర్మించాలి

ఆవిష్కరణలకు ఐపిఆర్లు లభిస్తాయన్నారు. దీనిపై విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. పేటెంట్లు సాధించే విధంగా సహకారం అందించడానికి ప్రత్యేకంగా ఐపిఆర్ పాలసీని తీర్చిదిద్దామన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ఎస్.సుమిత్ర, ఎస్.కె భట్టి, ఇన్నోవేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు, డీన్ ఏ.భుజంగ రావు, ఎన్.కిషోర్ బాబు, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్ పై వాలంటీర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలి



సంక్షేమ పథకాలు అందాలన్నారు. కోవిడ్ సమయంలో ఇంటింటి సర్వే లో వాలంటీర్లు కీలకపాత్ర వహించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వాలంటీర్ వ్యవస్థ పై ఇతర రాష్ట్రాల నుండి వచ్చి అధ్యయనం చేస్తున్నారని చెప్పారు. వ్యాక్సినేషన్ పై వాలంటీర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వ్యాక్సిన్ వేయించే బాధ్యత వాలంటీర్లు తీసుకోవాలన్నారు. వాలంటీర్లు చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులతో సన్మానిస్తున్నట్లు వెల్లడించారు. వాలంటీర్ల అందరినీ ఆయన అభినందించారు. యలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు రమణ మూర్తి రాజు మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ ఏర్పడిన తర్వాత పెన్షన్లు ప్రతీ నెల 1వ తేదీ నాటికి అందుతున్నాయని చెప్పారు. వాలంటీర్ వ్యవస్థ లేని సమయంలో పెన్షన్ లబ్ధిదారులు ఎన్నో అవస్థలు పడేవారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ఉన్నపుడు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందుతున్నాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ - 2 పి. అరుణ్ బాబు, వాలంటీర్లు విశిష్టమైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. యలమంచి నియోజక వర్గంలో సుమారు 1500 మంది వాలంటీర్లు ఉన్నారని చెప్పారు. ప్రజలకు అందిస్తున్న వివిధ సర్వీసులు అధారంగాను, సంక్షేమ పథకాలు పెండింగు లేకుండా ఎప్పటికప్పుడు అందించాలన్నారు. కోవిడ్ సమయంలో వైద్య సిబ్బందితో వాలంటీర్లు ద్వారా డేటా, తదితర సమాచార సేకరణలో వాలంటీర్లు కీలకపాత్రవహించారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవలందించి మరిన్ని మన్ననలు పొందాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ రమా కుమారి, డిసిసిబి అధ్యక్షులు సుకుమార వర్మ, అనకాపల్లి ఆర్డిఓ సీతారామారావు, తదితరులు మాట్లాడారు.

అంతకు ముందు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగార్జున సాగర్, డిపిఓ కృష్ణకుమారి, సర్పంచ్ లు, తహసిల్ధార్లు, ఎంపిడిఓలు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ వాలంటీర్ల సేవా పురస్కార్ లతో సత్కరించారు. వాలంటీర్లు తమ అనుభవాలను వివరించారు.

# టీకా ఉత్సవ్ ప్రచార చైతన్య అవగాహన ర్యాలీ




విశాఖపట్నం : శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్, ప్రకృతి చికిత్సాలయం మహారాణి పేట సహకారంతో జరిగిన అవగాహన ప్రచార ర్యాలీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశాఖ నగర ప్రథమ పౌరురాలు గొలగాని హరి వెంకట కుమారి ప్రసంగిస్తూ కరోనా రెండవ దశ తీవ్రంగా ఉన్నదని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, చేతులను తరచుగా శుభ్రపరచుకోవాలి. కరోనాను కట్టడి చేయవచ్చని అన్నారు. కేంద్ర ప్రభుత్వము ద్వారా వచ్చిన ఈ టీకాను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వ వైద్యశాలలో ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ, సచివాలయాల లోను, ప్రైవేట్ హాస్పిటల్స్ లోనూ టీకా వేస్తున్నారని 45 సంవత్సరాలు దాటిన అందరూ ,ఆరోగ్య సమస్యలు ఉన్న వారు వెంటనే టీకా వేయించుకోవాలని కోరారు. భారతదేశంలో 85 రోజులకు 100 మిలియన్ డోసెస్ వేసి ప్రథమ స్థానంలో ఉన్నారని, రెండో స్థానంలో అమెరికా 89 రోజులలో 100 మిలియన్ల డోసులు వేశారని, 3 వ స్థానంలో చైనా 102 రోజులు పట్టిందని అన్నారు. మన దేశంలో నేటి వరకు సుమారు 10 కోట్ల మందికి పైగా టీకా వేయించు కున్నారు విశాఖ జిల్లాలో ఈ నెల 11వ తేదీ వరకు 3,78,066 మంది వరకు టీకా వేయించుకున్నారు అని ఇందులో 2,43,838 మంది సీనియర్ సిటిజన్స్ గలరని తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారని, మొదటి డోస్ వేయించుకున్న వారికి రెండవ డోస్ వేసుకోవటానికి కనీసం ఆరు నుంచి ఎనిమిది వారాల వ్యవధి పడుతుందని, వ్యాక్సిన్ వేయించు కొనుటకు ఎలాంటి అపోహలు అనుమానాలు వద్దు అని చెప్పారు. కరోనా మహమ్మారిని కట్టడి చేయటానికి స్వచ్ఛంద సంస్థలు, ప్రజల, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకారం అవసరమని అన్నారు.

కరోనా వైరస్ గురించి అవగాహన కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను చైతన్య పరచడానికి, ప్రసార మాధ్యమాలు ద్వారా ప్రచారము చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొలగాని శ్రీనివాస్, ద్రోణంరాజు శ్రీ వాత్సవ్, డాక్టర్ ఎస్.లక్ష్మీ నారాయణ, డాక్టర్ ఎస్ శ్రీ లక్ష్మి, జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, డాక్టర్ వై.లక్ష్మణ్ రావు, 29వ వార్డు కార్పొరేటర్ యు.నారాయణరావు, పల్లా చలపతిరావు, ఎస్.మహేష్, ఎస్.చాతుర్య, గేదెల శ్రీహరి, హిమబిందు, చుక్కాకు ల రాం బాబు, డి.బాలాజీ, ఎం.మోహన్, ఎం.నరేష్, కె.శ్రీకాంత్ సత్తి బాబు, శారద, సిహెచ్.రాజు అధిక సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇగ్నో 34వ స్నాతకోత్సవం

*- 34వ స్నాతకోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకున్న ఇగ్నో*
*- కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రమేశ్ పోఖ్రియాల్ నిశాంక్, కేంద్ర మంత్రివర్యులు, విద్యాశాఖ, భారత ప్రభుత్వం*
*- కరోనా తీవ్రత కారణంగా అన్ని ప్రాంతీయ కేంద్రాలలో అంతర్జాల వేదికగా జరిగిన కార్యక్రమం*



విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) 34వ స్నాతకోత్సవం ఏప్రిల్ 15 వ తేదీన ఘనంగా జరిగింది. ఈ స్నాతకోత్సవంలో డిశంబరు 2019 మరియు జూన్ 2020 వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీలు అందజేశారు. స్నాతకోత్సవ ప్రధాన కార్యక్రమం ఏప్రిల్ 15 ఉదయం 11 గంటలకు ఇగ్నో ప్రధాన కార్యాలయం, న్యూఢిల్లీలో జరిగింది. విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీ రమేశ్ పోఖ్రియాల్ నిశాంక్ ముఖ్య అతిథిగా స్నాతకోపన్యాసం చేసారు. దేశంలోని అన్ని ప్రాంతీయ కేంద్రాలలో స్నాతకోత్సవ కార్యక్రమం అంతర్జాల వేదికగా ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. దేశంలో ప్రబలుతున్న కరోనా రెండవదశ నేపథ్యంలో విద్యార్థులకు కూడా జ్ఞాన్ దర్శన్ టివి, ఫేస్ బుక్, యుట్యూబ్ వంటి అంతర్జాల మాధ్యమాలద్వారా వీక్షించే సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవనీయ కేంద్ర విద్యా శాఖామాత్యులు డిగ్రీ డిప్లొమా పట్టాలు అందుకున్న విద్యార్థులందరికి, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు అందజేసారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు అందుకున్న డిగ్రీలు కేవలం వారికి ఉద్యోగాలలో ఉపయోగపడడం మాత్రమే కాక భారతదేశ సంస్కృతి, నాగరికతలను దశ దిశలా వ్యాప్తి చెందించడానికి ఉపయోగపడే మహత్తర ఆయుధాలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఎంతో ఉన్నతమైన మానవీయ విలువలను కలిగి ఉండి, తమ జ్ఞానాన్ని, తెలివితేటలను దేశ అభ్యున్నతికి ఉపయోగించినప్పుడే ఈ డిగ్రీలకు సార్థకత చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత సంవత్సర కాలంలో ఇగ్నో ద్వారా పి హెచ్ డి పూర్తి చేసిన వారికి డాక్టరేట్లు, వివిధ కోర్సులలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పిన విద్యార్థులకు బంగారు పతకాలు వర్చువల్ విధానంలో అందజేశారు.

# నేడు తెలుగు నాటకరంగ దినోత్సవ వేడుకలు

## రంగసాయి నాటక సంఘం ఆధ్వర్యంలో 'నటులున్నారు జాగ్రత్త' హాస్య నాటిక ప్రదర్శన

విశాఖపట్నం : తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖకు చెందిన ప్రముఖ రంగస్థల నాటక సంస్థ రంగసాయినాటక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు టి.ఎస్.ఆర్.కాంప్లెక్స్ , వైభవ్ జ్యూయలర్స్ ఎదురుగా ఉన్న రంగసాయి నాటక గ్రంథాలయం వేదికగా తెలుగు నాటకరంగ దినోత్సవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు రంగసాయి నాటక సంఘం, నాటక గ్రంథాలయం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ వేడుకల్లో భాగంగా బళ్లా షణ్ముఖరావు రచించిన 'నటులున్నారు జాగ్రత్త' అనే హాస్య నాటిక, ఇతర కళా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాటకరంగ ప్రముఖులు, నాటిక దర్శకుడు నవరస మూర్తి. కార్యక్రమ నిర్వహణ రథసారథి యన్.యన్.ఆర్. పాల్గొంటారు. నాటకాభిమానులు, నగర ప్రజలు ఈ కార్యక్రమానికి విచ్చేసి ఈ వేడుకలను విజయవంతం చేయవలసిందిగా కార్యక్రమ నిర్వాహకులు బాదంగీర్ సాయి కోరారు.

**విశాఖజిల్లా దళిత సంఘాల ఐక్య వేదిక సహాయ కన్వీనర్ మరియు సీనియర్ టీడీపీ నాయకురాలు ఈతలపాక సుజాత డా.బి.ఆర్ అంబేడ్కర్ 130వ జయంతి సందర్భంగా నగరంలో గల అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జోహారులర్పించి, కేక్ కట్ చేసి బాలబాలికలకు పుస్తకాలు, పెన్నులు, బాక్సులు మరియు అంబేడ్కర్ చిత్రపటాలను ఉచితంగా సుజాత అందజేశారు.**



## పెందుర్తి మండలం జుత్తాడ గ్రామంలో

# ఆరుగురు హత్య

**పాత కక్షల నేపథ్యంలో పసి పిల్లలతో సహా ఆరుగురిని నరికి చంపిన నర హంతకుడు**

**ఒక్కసారి గా ఉలిక్కి పడ్డా జుత్తాడ గ్రామం**

**నిందితుడిని ఉరి తీయాలంటూ బంధువుల ఆందోళన**

**రంగంలోకి దిగిన రిజర్వు పోలీసులు**

**పాత కక్షలే హత్యకు దారి తీసివుంటాయని భావిస్తున్న పోలీసులు**



నిందితుడు బత్తిన అప్పలరాజు









పెందుర్తి : విశాఖ జిల్లాలో దారుణంజరిగింది. పెందుర్తి మండలం జుత్తాడలో పాత కక్షలకు ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు బలయ్యారు. కొద్ది రోజులుగా రెండు కుటుం బాల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బత్తిన అప్పల రాజు అనే వ్యక్తి అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న మరో కుటుంబంలోని ఆరుగురిని అత్యంత కిరాతకంగా హతమార్చాడు. ఈ ఘటనతో జుత్తాడలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతులు బొమ్మిడి రమణ(63), బొమ్మిడి ఉషారాణి(35), అల్లు రమణ(63), బొమ్మిడి ఉషారాణి(35), అల్లు రమాదేవి(58), నక్కెళ్ల అరుణ(37), ఉషారాణి పిల్లలు బొమ్మిడి ఉదయ్(2), బొమ్మిడి ఉర్విష(6 నెలలు)గా గుర్తించారు. ఘటన తర్వాత నిందితుడు అప్పలరాజు నేరుగా పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయినట్టు సమాచారం. కేసు నమోదు చేసిన పెందుర్తి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు లొంగిపోయిన విషయాన్ని పోలీసులు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. ఆరుగురు హత్యకు గురైన ఘటనతో జుత్తాడ ఉలిక్కిపడింది. ఈ ఉదంతం గ్రామస్థులను తీవ్రంగా కలచివేసింది.

**పాత కక్షల నేపథ్యంలోనే హత్య !.. పోలీస్ స్టేషన్లో లొంగి పోయిన నిందితుడు ...**

పెందుర్తి లో జరిగిన హత్య కు సంబంధించి హంతకుడు బత్తిన అప్పలరాజు కూతురు పార్వతిని బమ్మిడి విజయ్ కుమార్ ఒకరికొకరు ప్రేమించుకున్నారు.. పెళ్లి చేసుకుంటానని చెప్పి బొమ్మిడి విజయ్ కుమార్ మోసం చేయడంతో.. 2018లో విజయ్ కుమార్ పై పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు... బొమ్మిడి విజయ్ కుమార్ విజయవాడకు చెందిన ఉషారాణి నీ పెళ్లి చేసుకుని విజయవాడ వెళ్ళిపోయాడు... బొమ్మిడి విజయ్ కుమార్ ఉషారాణి లకు ముగ్గురు పిల్లలు జుత్తాడ గ్రామంలో బొమ్మిడి విజయ్ కుమార్ తండ్రి బొమ్మిడి రమణ ఒక్కడే నివాసముంటున్నారు.... ఎంపీటీసీ ఎన్నికల ఓటు వేయడానికి విజయ్ కుమార్ భార్య ఉషారాణి అత్తగారు చిన్నత్త గారు జుత్తాడ గ్రామం కి వచ్చి బంధువులు వివాహం ఉండడం వలన గ్రామంలో ఉండిపోయారు.... బమ్మిడి విజయ్ కుమార్ తన పెద్ద కుమారుడు ని తీసుకొని శివాజీ పాలెం లో ఉండిపోయాడు.... జుత్తాడ గ్రామంలో బమ్మిడి విజయ్ కుమార్ తండ్రి రమణ భార్య ఉషారాణి ఇద్దరు పిల్లలు అత్తగారు చిన్నత్త గారు ఇంటిలో ఉన్నారు తెల్లవారుజామున చిన్నత్త బయటికి వచ్చి వాకిలి కడు గు తుండగా బత్తిని అప్పలరాజు ఆమెపై కత్తితో దాడి చేసి చంపి ఇంట్లో ప్రవేశించి విచక్షణారహితంగా ఇద్దరు చిన్న





పిల్లలను విజయ్ కుమార్ భార్య అత్త తండ్రులను కత్తితో నరికి చంపేశాడు. ఇంటి నుండి బయటకు వచ్చి అరుగుపైన అరగంట సేపు కూర్చొని అనంతరం100 కి కాల్ చేయడంతో పెందుర్తి పోలీస్ వచ్చి అరెస్టు చేశారు విషయం తెలిసిన వెంటనే నగర పోలీస్ కమిషనర్ మనీష్కుమార్ సిన్హా సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు అయితే ఒక దశలో గ్రామస్తులు పోలీస్ కమిషనర్ ని అడ్డగించి హంతకుడి ఇక్కడే ఉరి తీయాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడంతో పెద్దఎత్తున పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

## చిల్లపేట గ్రామంలో

# బాక్సర్ చిల్ల అప్పారావు సంతాపసభ

భీమునిపట్నం : చిల్లపేట గ్రామంలో బాక్సర్ చిల్ల అప్పారావు సంతాప సభ కార్యక్రమం లో 1వ వార్డు కార్పోరేటర్ ఎ.పద్మావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పారావు బాడీ బిల్డింగ్, భాక్సింగ్ కు చిల్లపేట లో ఎంతో మంది యువకులను తయారుచేసారనీ అన్నారు. శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నిర్మించిన తరువాత, ఆలయం ట్రస్టీ గా ఉండే వారనీ అంతే కాకుండా గ్రామము లో దేవాలయాలకు ఆయన సహాయ సహకారాలు అందిచ్చేవారనీ, పెద్ద:ల్లో పెద్దవాడిగా, యువకుల్లో యువకుడిగా అనేక సేవలదించేవారనీ, గ్రామములో ఎంత గానో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న ఆయన లేకపోవడం తీరని లోటు గానే మిగిలిపోతుందనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎ.రామునాయుడు, చిల్ల భాస్కర్ రెడ్డి, చిల్ల వంశీరెడ్డి, చిల్ల బాబయ్య రెడ్డి, ఎం.ఆదినారాయణ రెడ్డి, దల్లి. అప్పల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో

# వృద్ధుడు మృతి

భీమునిపట్నం : సంగి వలస జాతీయ రహదారి పై గురువారం ఉదయం జరిగిన రోడ్ ప్రమాదం లో ఒక వృద్ధుడు మృతి చెందారు రోడ్డు దాటుతుండగా విశాఖ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న కారు అప్పా రావు అనే 65 ఏళ్ల వృద్ధుడు డీ కొనడం తో తీవ్ర గాయాలు అయి తీవ్ర గాయాలైన అప్పా రావు ను ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యం లోనే మృతి చెందినట్లు గా పోలీసులు తెలిపారు. మృతుడి ది తూర్పు గోదావరి జిల్లా తుని మండలం తిమ్మాపురం గ్రామస్తుడి గా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుపతిలో తెలుగుదేశం గెలవడం ఖాయం

## విల్లూరి డాక్టర్ చక్రవర్తి



విశాఖపట్నం : తిరుపతి ఉప ఎన్నికల్లో ఓటమి తప్పదనే అక్కసుతో వైసీపీ అనేక వికృత చేష్టలకు పాల్పడుతోందని విశాఖ తెలుగుదేశం అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఒక ప్రకటనలో విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై రాళ్ల దాడి చేసారని, ప్రజలకు వాస్తవం తెలియడంతో అచ్చెన్నాయుడు పేరుతో ఫేక్ వీడియో తయారుచేశారన్నారు. సౌమ్యుడు,పార్టీకి విధేయుడిగా పేరుతెచ్చుకున్న అచ్చెన్నాయుడుపై విషం చిమ్మటం మానుకోవాలన్నారు.దుష్ట రాజకీయాలతో అచ్చెన్నాయుడు వంటి మంచి వ్యక్తి మీద చేస్తున్న దుష్ప్రచారాలను ఆపాలని,లేదంటే న్యాయపరమైన చర్యలకు సిద్ధం కావాలని హెచ్చరించారు. ప్రజలు వైసీపీ అకృత్యాలను గమనిస్తున్నారని, తగిన గుణపాఠం చెబుతారన్నారు. తెలుగుదేశం నాయకులంతా ఏకతాటిపై ఉన్నారని, బోగస్ వీడియోలతో తమ మధ్య విబేధాలు సృష్టించలేరని లోకేష్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నారని దోచుకోవడమే లక్ష్యంగా జగన్ మోహన్ రెడ్డి పాలన సాగుతోందని దుయ్యబట్టారు.ఒకసారి అవకాశముంటే ప్రజలు నమ్మి గెలిపించారని, సొంత కుటుంబ సభ్యులకే న్యాయం చెయ్యలేనివాడు రాష్ట్ర ప్రజలకు ఏమి న్యాయం చేస్తాడని ఘాటుగా ప్రశ్నించారు.కేసుల విషయంలో అమిత్ షా, మోదీ వద్ద సాగిలపడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు.ఏది ఏమైనా తిరుపతిలో తెలుగుదేశం గెలవడం ఖాయమని ఆ ప్రకటనలో చక్రవర్తి తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

### మనోనిగ్రహమే మహా సాధనం !

'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎవరూ వృథాగా కాలం వెళ్లబుచ్చకూడదన్నది' మన పూర్వీకుల సందేశం. నిరంతరాయంగా, ధర్మబద్ధంగా మన కర్తవ్యాలను నిర్వహిస్తూనే 'ఆత్మోద్ధరణ' దిశగా ప్రయాణించాలి. మళ్లీ మళ్లీ పుడుతూ చనిపోయే ('పునరపి జననం, పునరపి మరణం') కర్మబంధాలలో చిక్కుకొని అలమటించే పరిస్థితిని తెచ్చుకోకూడదు. ఈ మేరకు, 'విముక్తి (మోక్షం) కలిగించే తరుణోపాయాన్ని గీతాచార్యుడే మనకు సూచించాడు.

ఉద్ధరేదాత్మ నాత్మానం నాత్మానమవ సాదయేత్
ఆత్మైవ హ్యాత్మనోబంధుః ఆత్మైవ రిపురాత్మనః?
భగవద్గీత (6-5)

సంసార సాగరం నుంచి మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి. లోకంలో మనకు మనమే మిత్రులం, మనకు మనమే శత్రువులం. బయటి శత్రువులను సామదాన భేదదండోపాయాలతో జయించవచ్చు. కానీ, శరీరం లోపలి అంతశ్శత్రువులను జయించడం చాలా కష్టం. ముఖ్యంగా మనసును జయిస్తే అదే మంచి మిత్రుడౌతుంది. జయించలేకపోతే అదే మన పాలిట శత్రువువలె మారి, మనల్ని కుంగదీస్తుంది. మానవులకు అతిపెద్ద శత్రువులైన 'కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యం' (అరిషడ్వర్గాలు) అనేవి మనలోనే ఉంటాయి. ఈ అంతర్గత శత్రువులు బాహ్యమైన వాటికన్నా ఎంతో హానికరమైనవి, నిర్దాక్షిణ్యమైనవి.

ఆత్మకు ఆత్మయే బంధువు, ఆత్మకు ఆత్మయే శత్రువు. ఎవరికి దాహమేస్తే వారే నీళ్లు తాగినట్లుగా ఎవరి సాధన వాళ్లే చేసుకోవాలి. ఎవరి జ్ఞానాన్ని వాళ్లే సంపాదించుకోవాలి. సద్గురువులను ఆశ్రయించి ధ్యానసాధన చేయాలి. గురు ముఖతఃగానీ, సద్గ్రంథాధ్యయనం వల్లగానీ ఆత్మజ్ఞానాన్ని పొందినవారే ఆత్మోద్ధరణ చేసుకోగలుగుతారు. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలిచినట్లు మనం ఏ విధమైన కర్మలు చేస్తుంటామో అదేవిధమైన ఫలితాలను పొందుతాం. గురువు, శాస్త్రం, దైవం కూడా చివరికి మన ఆత్మోద్ధరణకు దారి చూపేంతవరకే పరిమితం. మన కాళ్లతో మనమే నడిచినట్లు, మన కండ్లతో మనమే చూస్తున్నట్లు, మన ఆకలిని మనమే తీర్చుకుంటున్నట్లు మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి.

మనసు చంచలమైంది. ఒకవంక మంచిపనుల వైపు, మరొక వంక చెడు ఆకర్షణలవైపు అది లాగుతూ ఉంటుంది. ఇంద్రియ నిగ్రహాన్ని ప్రయత్న పూర్వకంగా సాధించిన మనిషి మహోన్నతుడవుతాడు. ఇంద్రియ వ్యామోహంలో చిక్కుకున్నవాడు పతితుడవుతాడు. దశకంఠుడైన రావణుడు పది రకాలుగా ఆలోచించేవాడట. అతని నాలుగు తలలు మంచివైపు ఉంటే, ఆరు తలలు చెడువైపు లాగేవట. ఇంద్రియ చాపల్యమే మనిషి పతనానికి హేతువవుతుందన్నది నిజం. కాంచనాన్నీ (బంగారం), గాజు ముక్కనీ సమానంగా చూడగలిగిన శ్రీ రామకృష్ణ పరమహంస లాంటి మహానుభావులు లోకంలో చాలా అరుదుగా ఉంటారు. వివేకం, వైరాగ్యం కలిగినవారే మనసును జయించగలుగుతారు. అలా, మనోనిగ్రహం కలిగినవానికే మనసు మిత్రునిలాగా మారిపోతుంది. తన ఆప్తమిత్రుడు, బాల్య స్నేహితుడైన శ్రీ కృష్ణుని ఏదో అడగాలనే కోరికతో కుచేలుడు వెళ్లినా, స్వామి దివ్యత్వాన్ని కండ్లారా చూశాక, ఏమీ కోరకుండానే వచ్చేస్తాడు. అడగకుండానే ఐష్టైశ్వర్యాలనూ ప్రసాదిస్తాడు శ్రీకృష్ణ పరంధాముడు. అనన్య స్నేహభక్తి కుచేలునిదైతే, ఆశ్రిత వత్సలత పరమాత్మ తత్త్వం.

మనిషి ఎల్లవేళలా ధర్మబద్ధమైన, సకల ప్రాణి హితమైన కర్మలనే ఆచరించాలి. మనం చేస్తున్న పనులెలాంటివో ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి. సాధనతో జ్ఞానాన్ని సమీకరించుకోవాలి. సృష్టిలోని ప్రతి ప్రాణినీ పరమాత్మ స్వరూపంగా చూస్తూ, ప్రేమభావంతో మెలగాలి. అమూల్యమైన కాలాన్ని వృథా చేయకుండా నిరంతరం సత్కర్మాచరణలతో మనసును అదుపులో ఉంచుకోవాలి. నకారాత్మక మనోభావాల (నెగెటివ్ థాట్స్) ప్రభావం వల్లనే ఒత్తిడి, కోపం, విపరీత ధోరణులు, దీర్ఘకాలిక అనారోగ్యం వంటివి కలుగుతాయని మనస్తత్వ శాస్త్రవేత్తలూ అంటారు.

## మాస్కు లేకుండా బయటకు వెళ్లరాదు



కాకినాడ : కోవిడ్ మహమ్మారిని తరిమికొట్టేందుకు బయటకు వెళ్ళేటప్పుడు ప్రతి ఒక్కరు విధిగా మాస్క్ ధరించాలని, గుంపులు గుంపులుగా ఉండకుండా, భౌతిక దూరం పాటించాలని వాకర్స్ సంఘ జిల్లా కౌన్సిలర్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో మాస్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ సెకండ్ వేవ్ తీవ్రంగా వ్యాపిస్తున్నా పలువురు మాస్కులు లేకుండా యధావిధిగా బయట సంచరిస్తుండడంతో కరోనా కేసులు రెట్టింపు అవుతున్నాయన్నారు. సాధ్యమైనంత వరకు అందరూ ఇంట్లోనే ఉండాలని, విధిలేని పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, వచ్చేటప్పుడు మాస్క్ ధరించాలని అన్నారు. కేవలం వాహనదారులు కాకుండా బయటకు వచ్చే ప్రతి వ్యక్తి మాస్క్ ధరించాలని అడబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవ రావు, రేలింగి బాపి రాజు, సుబ్రహ్మణ్యం, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొటియా గ్రామాల గిరిజనుల రక్షణకు భరోసా కల్పించిన ఆంధ్రప్రదేశ్ పోలీసు

### కొటియా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వైవిసియం ఎర్రంనాయుడు



విజయనగరం : కొటియా గ్రామాల ప్రజలకు ఆంధ్రప్రదేశ్ పోలీసు రక్షణ కవచంలా అండగా ఉంటుందని కొటియా సిఐ వైవిసియం ఎర్రంనాయుడు గురువారం అన్నారు. పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఆర్.కూర్మనాథ్, రెవెన్యూ అధికారులు, కొటియా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎర్రంనాయుడు కొటియా వివాదస్పద గ్రామమైన దూలిభద్రలో గ్రామసభ నిర్వహించారు. అనంతరం, కొటియా సిఐ ఎర్రంనాయుడు మరియు ఇతర పోలీసు సిబ్బంది కొటియా వివాదస్పద గ్రామాలైన దిగువశంబి, ఎగువశంబి, దిగువ కొటియా, ఎగువ కొటియా, దిగువ గంజాయిభద్ర, ఎగువ గంజాయిభద్ర, నేరెళ్ళవలస, సారిక, పట్టు చెన్నూరు, పగుల చెన్నూరు, దొరల తాడివలస గ్రామాల్లో సందర్శించి, అక్కడి గిరిజనులుతో మమేకమై, ప్రభుత్వం గిరిజనులను ఆర్థికంగా ఆదుకొనేందుకు చేపడుతున్న వివిధ పథకాలను, కల్పిస్తున్న రాయితీలను వివరించారు. ఒడిస్సా ప్రభుత్వం కంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నదని, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, కొటియా గ్రామాల్లో నివాసం ఉంటున్న వారి రక్షణకు ప్రత్యేకంగా ఒక పోలీసు స్టేషను ఉందన్నారు. ప్రస్తుతం,సాలూరు రూరల్ పోలీసు స్టేషను మేడ మీద కొటియా పోలీసు స్టేషను పని చేస్తున్నదని, ఇక్కడ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా, తమను సంప్రదించవచ్చు నన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఎదుర్కొం టున్న ఇబ్బందులు, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన మౌళిక వసతులు గురించి పోలీసు అధికారులు అడిగి తెలుసుకున్నారు. కొటియా వివాదస్పద గ్రామాల్లో ఇటీవల కాలంలో ఒడిస్సా ప్రభుత్వ జోక్యం పెరిగిపోయిందని, తమకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోనే ఉండడం ఇష్టమని అక్కడ నివాసంఉంటున్న గిరిజనులు తెలిపారు. తాము నివసిస్తున్న ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలు, ఇండ్లను నిర్మించినట్లయితే తమకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని గ్రామస్థులు తెలిపారు.

ఇందుకు స్పందించిన పోలీసు అధికారులు కొటియా గ్రామాల్లో నివాసం ఉంటున్న గిరిజనుల సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని, త్వరలో అన్ని అభివృద్ధి ఫలాలు ఇక్కడ నివాసం ఉంటున్నవారికి అందే విధంగా కృషి చేస్తామని, ఎవరికీ భయపడవద్దని, ఏ సమస్య వచ్చిన తమకు ఫోను ద్వారా సమాచారం అందించినా, తక్షణమే స్పందించి, గిరిజనుల రక్షణకు చర్యలు తీసుకుంటామన్న భరోసాను ప్రజలకు కొటియా ఇన్స్‌పెక్టరు వైవిసిఎం ఎర్రంనాయుడు కల్పించారు. వివాదస్పద కొటియా గ్రామాల్లో సిఐ ఎర్రంనాయుడుతో పాటు పోలీసు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## 'మీకోసం' ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



కాకినాడ : రమణయ్యపేటలో మీకోసం సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు పంపిణీ జరిగింది.సీనియర్ సిటిజన్స్ సంఘ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థలో యువత అధికంగా చేరడం వలన మరిన్ని మంచి పనులు చేసే అవకాశం ఉందన్నారు.ఈ సంస్థ ద్వారా మంచివారితో స్నేహం ఏర్పడి మంచి పనులు చేస్తూ....

జీవితాన్ని సార్థకం చేసుకోవచ్చని బుద్ధ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, పిల్లి నాగేశ్వరరావు, వెంకీ,రాజు, సాయి, హరి తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### జీవితం – ఒక గమ్యం

జీవితం ఒక గమ్యం రా...
నడచిన కొలచి యెక్కువరా...
పరుగులు దీసే పయనంరా...
వెళ్ళిన కొలది యెంతోరా...

అడవులలో మానవులున్నా...
కొండల్లో నివసిస్తున్నా...
కాలం మానవ జీవనరా...
నడవడి మానవధర్మమురా...

బతికుంటే బలుసాకన్నారు పెద్దలు
అలగనీ...
లక్ష్య సాధన కాదంటామా?
కడలి ప్రయాణం మానేస్తామా?
గాలివోడలు వద్దంటామా?
శత్రువు నెదిరిస్తాము సరిహద్దుల్లో...

మనిషికి నడుపును జ్ఞానం రా...
మానవా.... నీ... మహనియ్యతినీ...
ఆరోగ్యం మనిషికిరా...
ముసలితనం కాదురా...
మహాభాగ్యంగా...
మోయుమురా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పది పరీక్షల ఫీజు చెల్లింపు గడువు పెంపు

### జిల్లా విద్యాశాఖాధికారి కె.చంద్రకళ


శ్రీకాకుళం : జిల్లాలోని పదవ తరగతి పరీక్షలు జూన్ - 2021 రెగ్యులర్ విద్యార్థులతో పాటు 2017 నుండి 2019 సం.లలో ఫెయిల్ కాబడిన విద్యార్థుల పరీక్షా ఫీజు చెల్లింపునకు ఈ నెల 20 వరకు గడువు పెంచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కుసుమ చంద్రకళ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన జారీచేసారు. రెగ్యులర్ విద్యార్థులతో పాటు గతంలో (న్యూ పాటర్న్) పరీక్షలు ఫెయిల్ అయిన విద్యార్థులను పంపుతున్న అన్ని యాజమాన్యాలు మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు. పరీక్ష రుసుమును ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 20లోగా చెల్లించవచ్చని, అలాగే రూ.50/-ల ఆలస్యపు రుసుముతో ఏప్రిల్ 25లోగా చెల్లించవచ్చని చెప్పారు. ఆలస్యపు రుసుము రూ.200/-లు చెల్లించిన ఎడల ఈ నెల 30వరకు గడువు ఉందని, అదేవిధంగా రూ.500/- ఆలస్యపు రుసుముతో మే 5వ తేదీ వరకు గడువు పెంపుదల చేసినట్లు ఆమె ఆ ప్రకటనలో స్పష్టం చేసారు. పరీక్షా ఫీజులు చెల్లించే పాఠశాల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల నామినల్ రోల్స్, ఇతర డాక్యుమెంట్లతో సహా www.bse.ap.gov.in వెబ్ సైట్ నందు సమర్పించవలసి ఉందని ఆమె వివరించారు. ఫీజు వివరములు (ఆలస్యపు రుసుము మినహాయించి ) రెగ్యులర్ విద్యార్థులకు రూ. 125/-లు, గతంలో అనగా 2017 నుండి 2019 సంవత్సరములలో (న్యూ పాటర్న్ ) పరిక్ష ఫెయిల్ అయిన విద్యార్థులు 3 కన్నా ఎక్కువ పేపర్లకు రూ. 125/-లు, 1 నుండి 3 పేపర్లకు రూ. 110/-లు, ఒకేషనల్ అభ్యర్థులకు రూ. 60/-లు (అదనంగా), అండర్ ఏజ్ అభ్యర్థులకు రూ. 300/-లు (అదనంగా), మైగ్రేషన్ సర్టిఫికేట్ పొందగోరు అభ్యర్థులకు రూ. 80/-లు (అదనంగా) చెల్లించాలని ఆమె ఆ ప్రకటనలో వివరించారు. కావున అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరూ దీనిని గమనించి సకాలములో పరిక్ష ఫీజు చెల్లించాలని ఆమె కోరారు.

## ఆత్మనిర్భర భారతానికి కట్టుబడి ఉంటానని పునరుద్ఘాటించిన అమెజాన్

విశాఖపట్నం : తన ప్రధాన కార్యక్రమమైన సంభవ్ ప్రారంభ సభలో 250 మిలియన్ డాలర్లతో అమెజాన్ సంభవ్ వెంచర్ ఫండ్ ను ప్రారంభిస్తున్నట్లు అమెజాన్ ప్రకటించింది. దీని ద్వారా ఎస్ఎంబీ డిజిటైజేషన్, వ్యవసాయం, ఆరోగ్యరంగాల్లో సాంకేతిక పరిజ్ఞాన ఆవిష్కరణలపై దృష్టిపెట్టే స్టార్టప్లు, వ్యాపారాలలో అమెజాన్ పెట్టుబడులు పెడుతుంది. ఈ వెంచర్ ఫండ్ డిజిటల్ ఇండియాను సాధ్యం చేసేందుకు ఉత్సాహంగా ముందుకొచ్చే సాంకేతిక పరిజ్ఞాన స్టార్టప్లలో మదుపు చేస్తుంది. అమెజాన్ సంభవ్ కార్యక్రమంలో అమెజాన్కు రాబోయే సీఈవో, ప్రస్తుత ఏడబ్ల్యుఎస్ సీఈవో ఆండీ జాసీ, అమెజాన్ గ్లోబల్ సీనియర్ వీపీ కంట్రీహెడ్ అమిత్ అగర్వాల్ మధ్య జరిగిన సంభాషణల నేపథ్యంలో ఈ కొత్త కార్యక్రమాలను ప్రకటించారు. భారతదేశంలో అనంతంగా ఉన్న అవకాశాలను అందరికీ అందించాలన్న అమెజాన్ దీర్ఘకాలిక కట్టుబాటును వాళ్లు మరోసారి చెప్పారు.

# చందన రూపుడు... సింహాచలేశుడు

## సంకీర్తన



దేశంలోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ విశాఖపట్నం నగరానికి 11 కి.మీల దూరంలో తూర్పు కనుమల్లోని సింహగిరిపై సముద్రమట్టానికి 800 అడుగుల(244మీ)ఎత్తున ప్రశాంత వాతావరణంలో శ్రీవరాహ లక్ష్మీ న ృసింహ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశారు. సింహాచలం ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రంగా ఉంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఇక్కడ కొలువ్కై ఉన్నాడు. నిత్యం చందనంతో కప్పబడి కనిపించే ఈ స్వామి నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం వ్కైశాఖ శుద్ధ తదియ (మే నెలలో) వస్తుంది.

ఆలయ చరిత్ర-స్థల పురాణం

స్వయంభూవ్కైన సింహాచల శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి వారికి ఇక్కడ 11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం బట్టి తెలుస్తోంది. కళింగ శైలిలో నిర్మించిన ఈ ఆలయం అదుతేమైన శిల్ప కళ, అందమైన గోపురాలతో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆలయంలో పలు చారిత్రక సందరాభ్ల్లో వేసిన శిలా శాసనాలు చారిత్రక పరిశోధకులను ఆకర్షిస్తాయి. సత్యకాలంలో వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన న ృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ న ృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ రోజూ నాలుగు వేదాలు, నాలాయిర దివ్య ప్రబంధాలు, పురాణాలు స్వామి వారి సన్నిధిలో పారాయణ చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వ్కెష?వ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (రూ.52 కోట్లు)కలిగిన దేవాలయమిదే. ఏడాది మొత్తంలో 12 గంటలు మాత్రమే దేవుడి నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. శ్రీవరాహ లక్ష్మీ న ృసింహస్వామి వారు ఏడాదిలో 364 రోజులు సుగంధ భరిత చందనంతో కప్పబడి ఉంటారు. భక్తులకు నిత్యం దర్శనం ఇచ్చేది.. ఈ చందన అవతారంలో వుండే స్వామి వారే. ఏటా ఒక్క వైశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే.. అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ ఆ నిజరూప దర్శనం ఉంటుంది. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసా దంగా భక్తులకు అందజేస్తారు. అలాగే గిరి ప్రదక్షిణ కూడా ఇక్కడ ప్రత్యేకంగా జరిగే ఉత్సవం.



మిగతా సమయాల్లోనూ ఎంతో రద్దీగా ఉండే సింహాచలం ఆలయం ఈ రెండు సందరాభ్ల్లో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలు ఉంటాయి. ఆలయంలో కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని కోరికలు కోరుకుంటే అవి తీరుతాయనేది భక్తుల విశ్వాసం.

### జనతా పోలీసులని నియమించాలని
## పోలీస్ కమిషనర్‌కు వీరుమామ వినతి




విశాఖసిటీ : కోవిద్ విజృంభిస్తు ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న కూడా ఇంకా చాలా వరకు అజాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని, అందుకే ప్రతి ఒక్కరిని జనతా పోలీస్ లను చేసి, ఎవరైనా, ఎక్కడైనా మాస్క్ లేకుండా కనిపిస్తే వెంటనే ఫోటో క్లిక్ చేసి ఒక ప్రత్యేకమైన వాట్సాప్ నంబర్ కు పంపే విధంగా చేయాలని, తర్వాత వాళ్ళకి ఎంతైనా జరి మానా వేసే విధంగా చేస్తే గాని ప్రజలు అప్రమత్తం గా ఉండరని ఆశ్ర, ఆంధ్ర ప్రదేశ్ అవేర్నెస్ హెడ్ వీరుమామ తెలి పారు. డబ్బులు కంటే ప్రాణం విలువ చాలా గొప్ప దని, ఇలా కొంతమంది అజాగ్రత్త వలన అమాయ కుల ప్రాణాలు, పెద్దవాళ్ళు ఇబ్బందులు పడు తున్నా రని, ప్రతి ఒక్కరు ఒక పోలీస్ అయి మాస్క్ తో మన ప్రాణం కాపాడుకోవాలనే నినాదం అందరిలో వెళ్లేలా చూడాలని పోలీస్ కమిషనర్ ను మెయిల్ ద్వారా కోరారు.

## ఎలక్షన్ కౌంటింగ్ ఎప్పుడు వచ్చినా వైసీపీ గెలుపు తథ్యం
### విజయభాను ప్రతినిధితో సిఇసి సభ్యులు పైలా



పరవాడ : ఇటీవలే జరిగిన ఎమ్ పిటిసి మరియు జడ్పిటిసి ఎన్నికల్లో కౌంటీంగ్ ఎప్పుడు వచ్చిన మండలములో వైసిపి గెలిచీ ఎంపిపి పీఠం దక్కించు కోవడము పక్కా అని వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసు రావు తెలిపారు. గురువారము అయన విజయ భాను ప్రతి నిథితో మాట్లడుతూ మండలములో 14ఎమ్ పిటిసి స్దానల్లో ఉండుగా అందులో పది ఎమ్‌పిటిసి స్దానాలు వైసిపి గెలుస్తుంది అన్నారు. ఈసారి ఎలాగైనా ఎంపీపీ పీఠం వైసిపికే దక్కాలనీ దృఢసంకల్పంతో వైసీపీ శ్రేణులు అందరూ కష్టంచిపనిచేసారు అన్నారు. జడ్పిటిసి కూడా వైసిపే గెలుస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని ప్రభా వితము చూపాయి అన్నారు. పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డిఅదీప్ రాజ్ చేసిన అబి, వృద్ధికి ప్రజలు రుణం తీర్చుకున్నారు అన్నారు. మండ లములో ఎంపిపిపీఠం మరియు జడ్పిటిసి గెలిచి ఎమ్మేల్యే అధీప్‌రాజ్ కు బహు మతిగా అందజేస్తా మన్నారు. సర్కార్ అంద జేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని కుల, మత, వర్గ, లింగ తేడా లేకుండా రాజకీయాలుకు అతీ తంగా ప్రజలు అందరికీ అందజేయడమే వైసీపీ ప్రభుత్వము యొక్క ముఖ్య లక్ష్యమని తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను 33/11కెవి పీడర్ సంబం ధించి ఎబి స్విచ్ మరమ్మత్తులు మరియు చెట్టు కొమ్మలు తొలగింపు కారణంగా ఈ రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తులసి నగర్, భేతని చర్చి, గాయత్రి నగర్, ఎస్సీ కాలనీ, లక్ష్మీవానిపాలెం, ఎఫ్‌సిఐ లే అవుట్ మరియు ఎపిహెచ్‌బి కాలనీ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజ నీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించవలసినిదిగా అసి స్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉపాధి హామీ కూలీల శ్రమదానం



శ్రమదానం చేస్తున్న కూలీలు

మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలో పలు గ్రామాల్లో జలశక్తి అభియాన్ పథకంలో భాగంగా ఉపాధి కూలీలు కాలువ గట్లు, చెరువు గట్లుపై శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎంపీడీవో అరుణశ్రీ మాట్లాడుతూ చెరువులో పూడికతీత పనులు చేయడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అరకులోయలో రవిబాబు అభినందన సభ

అరకులోయ : రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభ రవిబాబు కు అరకు లోయలో నేడు అభినందన సభ ఏర్పాటు చేస్తున్నట్లు గురువారం విలేకరులకు తెలిపారు. ప్రధమ ఎస్టీ కమిషన్ నియమితులైన తొలిసారిగా అరకు లోయలో అడుగు పెడుతున్న రవిబాబు కు ఈ ఏర్పాటు చేస్తున్నట్లు అన్నారు.

అరకులోయ పున్నమి గోష్టి సమావేశ మందిరంలో జరిగే సభకు...

ఆదివాసీ సంఘాలు ప్రజలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వైసిపి నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు.

## ఏపిసిఒఎస్‌లో విలీనం చేయాలని ఎంపీ, ఎమ్మెల్యేకు వినతి

కొయ్యూరు : ఇంగ్లీషు అండ్ లైఫ్ స్కిల్స్, ఐటి ట్రైనర్స్‌లు కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామంలో అరకు ఎంపి గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిలను కలిసి ట్రైబల్ వెల్ఫేర్, ఆశ్రమ, సాంఘిక సంక్షేమ పాఠశాలలో గత మూడు సంవత్సరాల నుంచి తమ సేవలను అందిస్తున్న ట్రైనర్స్‌లను నైపుణ్య వికాస్ ప్రాజెక్టులో కొనసాగిస్తూ, ఏపిసిఒఎస్‌లో విలీనం చేయాలని వినతిపత్రం అందజేశారు.

ఈ విధంగా ప్రాజెక్టు కొనసాగిస్తే సుమారు 900 కుటుం బాలకు ఉపాధి పొందే అవకాశాలు ఉన్నా యన్నారు. కావున వీరిని ఈ ప్రాజెక్టులో కొనసా గించాలని, ఏపిసిఒఎస్‌లో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని ఎంపి, ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందిం చారు.



ఎంపీ, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# రైతు, కార్మిక శంఖారావ సభను జయప్రదం చేయండి



గాంధీ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం : ఈ నెల 18న మధ్యాహ్నం 3గంటలకు విశాఖ ఆర్.కె.బీచ్ వద్ద జరగనున్న రైతు, కార్మిక శంఖారావ సభను విజయవంతం చేయాలని అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి నాయకులు విశాఖ ప్రజలకు కార్మికులకు విజ్ఞప్తి చేయడ మైనది. ఈ మేరకు జివియంసి గాంధీ విగ్రహం వద్ద గురువారం పోస్టర్ ఆవి ష్కరణ చేయడమైనది. ఈ సందర్భంగా ఉక్కు పరిరక్షణ, కార్మిక ప్రజా సంఘాల కమిటీల ఛైర్మన్లు ఎం.జగ్గు నాయుడు, మంత్రి రాజశేఖర్, వైస్ ఛైర్మన్ పడాల రమణలు ప్రసం గిస్తూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం దేశసంపద సృష్టిస్తున్న కార్మిక చట్టా లను యజమానులకు అనుకూలంగా 4లేబర్‌కోడ్స్‌గా మార్చివేసిందని, రైతులకు, వ్యవసాయరంగానికి తీవ్ర నష్టదాయకంగా 3నల్లరైతు వ్యతిరేక చట్టాలను చేసిందని, ప్రజల సంపద అయిన స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకుందని ఈ విధానాలుపై ప్రజలు ఉద్య మించాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వ ప్రజాద్రోహవిధానాలపై రైతులు గత 5నెలలుగా పోరాడుతున్నారు. స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణపై విశాఖలోను రాష్ట్ర వ్యాప్తంగా ను ఉద్యమం జరుగుతున్నది. అయినా మోడీ ప్రభు త్వం పార్లమెంట్‌లో తనకు వున్న మందిబలంతో అహంకార పూరితంగా కార్పొరేట్ శక్తులకే కొమ్ముకాస్తున్నదని విమర్శించారు. ప్రజా ఉద్యమం ద్వారా మోడీ ప్రభుత్వ విధానా లను త్రిప్పికొట్టాలని దీనిలో భాగంగా జరగనున్న రైతు కార్మిక శంఖారావ సభను జయప్రదం చేయాలని, సభకు ముందు పామ్ బీచ్ వద్ద గల అల్లూరి విగ్రహం నుండి ఆర్‌కెబీచ్ వరకు జరిగే ప్రదర్శనలో పెద్ద ఎత్తున కార్మికులు, రైతులు, ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో....

సిఐఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్. కనకారావు, ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బి. నాగభూషణం, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి కె.రామ్మూర్తి ఎఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి గణేష్‌పాండా, టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు, సిఐటియు నగర అధ్యక్షులు ఆర్‌కెఎస్‌వి కుమార్, డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి యు.ఎస్.ఎన్.రాజు, ఐద్వా కార్య దర్శి జి.ప్రియాంక, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు ఫణీంద్ర, నాగరాజు, ఎస్‌ఎఫ్ఐ కార్య దర్శి ఎల్.జె. నాయుడు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్, కెవిపిఎస్ నాయ కులు ఆర్‌పి రాజు,అంబేద్కర్ భవనము గౌ॥అధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు, పిడిఎస్‌ఓ నాయకులు విశ్వనాథం, మోహనకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పి.బోనంగి పంచాయితీ భవనాన్ని పాలకవర్గానికి అప్పజేప్పేది ఎప్పుడు?



పరవాడ : పరవాడ మండలము పి.బోనంగిలో పంచాయితీలో నూతన భవనాన్ని నిర్మించడానికి అప్పటి సర్పంచ్ అద్వర్యంలో శ్రీకారము చూట్టారు. దీని కోసము ఎమ్ జిఎన్ అర్ జియస్ నిదులు 14లక్షలు రూపాయాలు వెచ్చించి పంచాయితీ కార్యాలయాన్ని నిర్మించారు. ఈ కార్యలయాన్ని 2019వ సంవత్సరములో అనాటి శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి చేతులు మీదగా ప్రారంభము అయన సంగతీ అందరికీ తెలిసిందే...కాని ఇప్పటికీ పంచాయితీ భవనాన్ని ఇటీవలే జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నూతన గ్రామపంచాయితీ పాలకవర్గనికీ అప్పగించలేదు అని పి.బోనంగి ప్రజలు చెప్తున్నారు. ఈ విషయమై స్దానిక పంచాయితీ కార్యదర్శి యమ్ .సుభాష్ ను వివరణ కోరగా పి.బోనంగి మాజీసర్పంచ్ అద్వర్యంలో నూతన పంచాయితీ నిర్మాణము కోసము ఎమ్ జిఎన్ అర్ జియస్ నిదులు 14లక్షలు రూపా యలు మంజూరు అయిన విషయము నిజమేఅన్నారు. దాంట్లో సుమారు 6లక్షలు రూపాయాలు ఇప్పటికే నిదులు చెల్లింపులు జరిగాయి అని తెలిపారు. భవనము నేటికీ అసంపూర్తిగా నిర్మితమైఉందిఅన్నారు. అ పంచాయితీ భవనాన్ని ఇప్పటికైనా నూతనంగా ఎన్నికైనా గ్రామపంచాయితీ పాలకవర్గానికి అప్పగించి గ్రామ పంచాయితీ కార్యకలపాలు సజావుగా సాగడానికి సహకరించాలని కోరారు.

## ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ పక్కాగా అమలు చేయండి
### ఐటిడిఎ పిఓ డాక్టర్ వెంకటేశ్వర్ సలీజామాల





పాడేరు : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పక్కాగా అమలు చేయాలని సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ సలీజా మాల ఆదేశించారు. ఆశ్రమాల్లో మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖ అధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో గురువారం ఐటిడిఎ కార్యాలపు సమావేశ మందిరంలో ఏజెన్సీ డిఇఓ నిర్వహించిన సమావేశంలో ప్రాజెక్టు అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫారం బూట్లు.బెల్టు. పుస్తకాలు.బ్యాగ్. సరఫరా చేసిందని కానీ 60 శాతం మంది విద్యార్థులు బూట్లు యూనిఫారం లేకుండా పాఠశాలలకు హాజరవుతున్నారు రూ. 105 కోట్లతో పాఠశాలలకు కల్పిస్తున్న తాగు నీరు. మరుగుదొడ్లు. నిర్మాణాలు పాఠశాలల సుందరీకరణ విద్యుత్ సదుపాయాలు వంటి పనులు ఇంకా పూర్తి కాలేదని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అమ్మ ఒడి. విద్య కానుక. మధ్యాహ్న భోజనం అందించాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులు పైనే ఉందన్నారు. ఈ సమావేశం జిల్లా విద్యాశాఖ అధికారి ఏజెన్సీ. డి.మన్మధరావు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడలో పేదలకు చీరల పంపిణీ



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మాకవరపాలెం : యువత సేవా కార్యక్రమాలు చేయడం అలవర్చుకోవాలని మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీషా అన్నారు.

మాకవరపాలెం మండల కేంద్రంలోని దళితవాడలో గురువారం మార్తి సాంబశివరావు, శేఖర్ల ఆర్థిక సాయంతో సమకూర్చిన 50 చీరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లాలం లక్ష్మణ్‌కుమార్ , స్టీల్ ప్లాంట్ ఉద్యోగి ఎ.వెంకటరమణ పాల్గొన్నారు.

### ఈనెల 18న రైతు కార్మిక సమర శంఖారావ సభను
## జయప్రదం చేయండి



పాడేరు : కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నది. దీనిలో భాగంగా 3 వ్యతిరేక చట్టాలు,విద్యుత్ చట్టం సవరణ, కార్మిక చట్టాలను రెడ్డి,విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తున్నది.ఇప్పటికే దేశంలో రైతు సంఘాలు 4 నెలలు గా ఆందోళన చేస్తున్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని అమ్మివేయడం, మూసివేయడం వంటి చర్యలు చేపట్టారు, బడా పారిశ్రామిక వేత్తలు కి లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ సామాన్య ప్రజలు కి భారాలు వేస్తున్నారు.

ఈ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్18 న వేలాది మందితో ఆర్.కె బీచ్ వద్ద జరుగు బహిరంగ సభలో రైతు సంఘాలు అఖిల భారత నాయకులు రాకేష్ సింగ్ టికయాత్, అశోక్ దావలె, బల్ కరణ్ సింగ్,బి.వెంకట్,వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు.

కావున ఈ సభకి కార్మికులు, రైతులు విద్యార్థులు, యూవజనులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఆర్.శంకరరావు.సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు, ఎల్.సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

# దర్శకుడు మణిభూషణ్‌కు గోదావరి నంది పురస్కారం



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ దర్శకుడు మరియు రచయత, జాతీయ అవార్డు గ్రహీత మణి భూషణ్ కు వారి సేవలను గుర్తించి ఉగాది జాతీయ విశిష్ట పురస్కార ప్రదానోత్సవం లో భాగంగా గోదావరి నంది పురస్కారానికి ఎంపికచేసినట్టు రాజమండ్రికి చెందిన అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ఫిలాంత్రోపిక్ సొసైటీ వ్యవస్థాపకుడు డాక్టర్ అద్దంకి రాజా తెలియజేశారు. స్థానిక పౌరగ్రంధాలయం లో జరిగిన ఉగాది పురస్కార వేడుకల్లో అవార్డు ప్రదాత పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ చేతులమీదుగా అత్యంత ప్రతిష్టాత్మక గోదావరి నంది అవార్డు ను దర్శకుడు మణి భూషణ్ కు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా అద్దంకి రాజా మాట్లాడుతూ గత 25 ఏళ్ళ నుండి శ్రీ రేగిడి మణి భూషణ్ కుమార్ ఎన్నో సేవలు చేస్తూ , ప్రకృతి, పర్యావరణం, పర్యాటకం, సంస్కృతి, సాంప్రదాయపరిరక్షణ, సామజిక చైతన్యం, మానవత్వం, దార్శనికత, విద్య, సాంకేతిక విజ్ఞాన ప్రచారం, రచన, మాతృభాష, చిత్రకళా, దర్శకత్వం - రంగాలలో ఎనలేని సేవలకు ఎన్నో రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ అవార్డులు అందుకుని విశాఖ ఆణిముత్యం, సమాజామిత్ర, సంఘమిత్ర, విశాఖరత్న, గురుబ్రహ్మ, దర్శకమణిరత్న వంటి ఎన్నో బిరుదులూ పొంది, బహుముఖ ప్రజ్ఞశాలి గా విశాఖ ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తి చేయడం లో వారి విశేష కృషి ని గుర్తిస్తూ జాతీయ స్థాయి లో మా సంస్థ 'గోదావరి నంది పురస్కారం 2021' అవార్డు వారికీ ఇవ్వడం వారి ప్రతిభకు పట్టాభిషేకం అని రాబోయో రోజుల్లో వారిసేవలు మరింత ఎక్కవగా సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా దర్శకుడు మణి భూషణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి లో దాగిఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ, వారి సేవలను మరింత సృజనాత్మకతతో పురస్కారాలు అందిస్తూ గౌరవించడం కొంతమందికి మాత్రమే సాధ్యం దేశ, విదేశాలలో ఉన్న ప్రతిభావంతులను గుర్తించి వారికీ సముచిత స్థానం కల్పించి, ప్రతిభ పరిమళం లాంటింది అది అందరకి అందాలని, తెలియాలని చేస్తున్న ఈ ఉగాది కార్యక్రమం లో నన్ను గుర్తించి గోదావరి నంది పురస్కారం 2021 ను ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ చేతులుమీదుగ ప్రధానం చేసినందుకు అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ఫిలాంత్రోపిక్ సొసైటీ వ్యవస్థాపకుడు డాక్టర్ అద్దంకి రాజా కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రాబ్ గ్రూప్ ఇండియా అధినేత హీరో ఆదిత్య భూషణ్, ఎడిటర్ నీరజ, సీఈఓ సీతారామ స్వామి, మిత్రులు, విశాఖ కళాకారులూ హాజరయ్యారు.






గురువారం అంజనేయ స్వామి గుడి వద్ద నున్న పూర్ణ కల్యాణ మండపంలో పెద్దాపురం నియోజకవర్గం పరిధిలో వాలంట్రీస్ సత్కార కార్యక్రమంలో పాల్గొని ఎంపికైన వాలంట్రీస్ కు వజ్ర, రత్న సేవా పురస్కారాలను అందించిన జాయింట్ కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

# తుమ్మపాల సమస్యల పరిష్కారానికి కృషి

## సర్పంచ్ తట్టా పెంటయ్యనాయుడు



అనకాపల్లి : మేజర్ పంచాయితీ తుమ్మపాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు సర్పంచ్ తట్టా పెంటయ్యనాయుడు తెలిపారు. గురువారం ఆయన పంచాయితీ పరిధి గుండాల వీధి 13వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పారిశుధ్య సమస్యపై దృష్టి సారించడం జరుగుతుందని ఎప్పటికప్పుడు వార్డులో చెత్తా, మురుగును తొలగించేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వాలంటీర్ల ద్వారా తన దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో...

పంచాయితీ ఈవో శ్రీనువాసరావు, ఈశ్వర రావు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## ఎస్ఐ మల్లేశ్వరరావు సేవకు

# పోలీసు సేవా పతకం

అచ్యుతాపురం : నిస్వార్థంగా సేవలు అందించిన ఉద్యోగులకు నిజమైన గుర్తింపు లభిస్తుంది. మండలంలో పూడిమడక మెరైన్ పోలీసు స్టేషన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ చింతాడ మల్లేశ్వరరావుకు ప్రభుత్వం అందిస్తున్న ఉగాది పురష్కారం దక్కినట్లు ఆయన గురువారం తెలిపారు. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పోలీసు సేవా పతకం అందించినట్లు తెలిపారు. ఈ పురష్కారం రావడం పట్ల ఎస్ఐ మల్లేశ్వరరావును పలువురు అభినందించారు.

# పోరాటాలతోనే మోడీ సంస్కరణలను అడ్డుకుందాం

## ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకుందాం

### యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జి.ఎస్.రాజేశ్వరరావు




విశాఖపట్నం : నరేంద్రమోడీ అనుసరిస్తున్న కార్మిక, రైతు ప్రజావ్యతిరేక విధానాలను పోరాటాలు ద్వారానే నిలువరించగలమని ప్రభుత్వరంగ పరిశ్రమలను కాపాడుకోగలమని యునైటెడ్ ఎలక్ట్రిసిటీఎంప్లాయిస్ యూనియన్ గౌ॥ అధ్యక్షులు జి.ఎస్. రాజేశ్వరరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణ కోసం జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 14వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను రాజేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యాజమన్యాలకు అనుకూలంగా మార్పు చేసిందని అన్నారు. 44 కార్మిక చట్టాలను 4 లేబర్‌కోడ్స్‌గా మారుస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. భారతదేశంలో 130కోట్ల మందికి అన్నం పెడుతున్న రైతులకు నష్టం చేసే విధంగా నల్ల చట్టాలను తీసుకుని వచ్చి వ్యవసాయాన్ని కూడా కార్పొరేటీకరణ చేయడానికి పూనుకుందన్నారు. అలాగే దేశ ఆర్థికవ్యవస్థకు వెన్నుముకగా వున్న ప్రభుత్వరంగ పరిశ్రమలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. ఇప్పటికే రైల్వే, బిఎస్ఎన్ఎల్, పోర్టు, ఎయిండియా, ఆయిల్ పరిశ్రమలు, బ్యాంకులు, ఎల్.ఐ.సి., రక్షణరంగంతో పాటు స్టీల్‌పరిశ్రమలను కూడా ప్రైవేటుపరం చేయడానికి పూనుకుందన్నారు. మోడీ అనుసరిస్తున్న ఈ విధానాలు వలన అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ కంపెనీలు మినహా మిగిలిన అన్ని తరగతుల ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే గత నవంబరు 26 నుంచి ఢిల్లీలో రైతులు లక్షాలాది మంది రోడ్డుపై బెటాయించి ఆందోళన చేస్తున్నారని అన్నారు. విశాఖలో స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ పరిరక్షణ కోసం ఫిబ్రవరి 12తేది నుండి రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయని జివియంసి గాంధీవిగ్రహం వద్ద గత 13 రోజుల నుంచి దీక్షలు జరుగుతున్నాయని ఈరోజు దీక్షలో ఆటోరిక్షా కార్మికులు పాల్గొనడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. కార్మిక కర్షక ఐక్యతతో ఈ నెల 18వ తేదీన విశాఖ ఆర్కే బీచ్‌లో వేలాది మందితో గొప్ప బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ బహిరంగ సభకు ముఖ్య వక్తగా ఢిల్లీ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న రాజివ్ తికాయత్, ఆశోక్ ధావలే బల్‌కరన్ సింగ్, బి.వెంకట్ వంటి పదిమంది నాయకులు ఢిల్లీ నుంచి హాజరవుతున్నారన్నారు. ఈ సభలో పాల్గొనడం ద్వారా మోడీ విధానాలకు కార్మికులు, రైతులు అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. ఈ రోజు దీక్షా శిబిరంలో విశాఖ ఆటోరిక్షా కార్మిక సంఘం (సిఐటియు) గౌ॥అధ్యక్షులు

కె. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దౌలపల్లి అప్పలరాజు, గురునాధ్, కె.వి.రమణ, విశాఖ ఆటోరిక్షా కార్మిక సంఘం ఎఐటియుసి నాయకులు ఎస్కె రెహమాన్, వామన మూర్తి, దుర్గా మల్లేష్, పడాల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



విశాఖపట్నం : డైమండ్ పార్క్ దొండపర్తి పరిధిలో గురువారం బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్యాలయం వద్ద జరిగాయి. ముందుగా అధ్యక్షుడు డా.గంటా శంకర్రావు కేక్ కటింగ్ చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి పిల్లలకు బిస్కట్లు, పలకులు పుస్తకాలు, చాక్లెట్లు మరియు అరటి పళ్ళు పంపిణీ చేశారు. కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యక్షులు, సమతా నారాయణరావు,సెక్రెటరీ కరెడ్ల అప్పలరాజు, కోశాధికారి శాంతి కుమారి, మహిళ ప్రతినిధి తాటిపూడి రత్న, సబ్బవరపు పార్వతి, యు.రాజు, శ్రీనివాసు, పైడిరాజు, అప్పారావు, లక్ష్మణ్ రావు, కె.నూకరాజు, కె.రేవతి పాల్గొన్నారు.

# అంగన్వాడీ అభివృద్ధి కమిటీ సమావేశం

గొలుగొండ : మన అంగన్వాడి నాడు నేడు పనులపై అంగన్వాడి అభివృద్ధి కమిటీలకు మండల స్థాయి శిక్షణ తరగతులు గురువారం గొలుగొండ మండల కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఐసిడిసి ప్రాజెక్ట్ అధికారిని రమణి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. మండలంలో 14 అంగన్వాడి స్కూల్స్ మొదటి విడతగా ఎంపిక చేయడం జరిగిందని, ఏడు స్కూళ్ల భవనం కొరకు మరొకొన్ని మరమ్మతుల కొరకు, ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్యవతి, భాస్కర్‌మణి, మండల డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్, హౌసింగ్ అధికారి జెఈ ఏర్రాప్రాత్రుడు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి తల్లులు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హై స్కూల్ విద్యార్థులకు నాలుగో వార్డ్ కార్పొరేటర్ కొండబాబు సిబిఎస్ఇ పుస్తకాలు పంపిణీ

భీమునిపట్నం : జీవిఎంసి నాలుగో వార్డ్ లో భాగంగా మంగమారి పేట లో హై స్కూల్ సిబిఎస్ పుస్తకాలు పిల్లలకు నాలుగో వార్డ్ కార్పొరేటర్ డి.కొండ బాబు కు పంపిణీ చేశారు. అలాగే పిల్లలు తినే ఆహారం పరిశీలిస్తూ మరియు అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలతో మాట్లాడారు ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దూడ అచ్యుత్, మేరుగు చిన్నారావు, నాగోతి సింగన్న, బడే చిన్నారావు, మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రిలయన్స్ జ్యూయల్స్‌లో సంప్రదాయ బంగారు ఆభరణాలతో ఉగాది సెలబ్రేషన్స్

విశాఖపట్నం : భారతదేశంలోని అత్యంత విశ్వసనీయ ఆభరణాల బ్రాండ్ రిలయన్స్ జ్యువెల్స్ ఉగాది శుభ సందర్భంగా సంప్రదాయ బంగారు ఆభరణాల శ్రేణికి సొగసైన డిజైన్ల మిశ్రమాన్ని జోడించినట్లు రిలయన్స్ జ్యూయల్స్ సీఈవో సునీల్ నాయక్ తెలిపారు. దేశంలోని వైభవం, గొప్పతనాన్ని పండుగలలో చూడవచ్చని పేర్కొన్నారు. ప్రతీ ప్రాంతం విభిన్న సంస్కృతిని అనుసరిస్తోందన్నారు. పంటలు కోసే సమయంలో నూతన సంవత్సరాన్ని జరుపుకుంటారన్నారు. ఉగాదిని ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలుస్తారని పేర్కొన్నారు. మహారాష్ట్రలో గుడి పాడ్వా, దక్షిణాన ఉగాది, అస్సాంలోని బిహు, పంజాబ్‌లోని బైసాకి, బెంగాల్‌లో పోయిలా బోయిసాఖ్ తదితర పేర్లతో కొత్త సీజన్ ప్రారంభానికి గుర్తుగా జరుపుకుంటారని వివరించారు. సంప్రదాయ ఆభరణాలతో పాటు ప్రాంతీయ దుస్తులతో భారతదేశంలో నూతన సంవత్సర సారాన్ని క్యాప్చర్ చేస్తోందన్నారు.

## కామ్రేడ్ స్వామి మృతి కార్మికోద్యమానికి తీరని లోటు

### - సిఐటియు జిల్లా కమిటీ

విశాఖపట్నం : సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా, జిల్లా కార్యాలయంలో సుదీర్ఘ కాలంపాటు ఆర్థిక వ్యవహారాల నిర్వాహకులు (అకౌంటెంట్)గా పనిచేసిన కామ్రేడ్ కె.ఎన్. స్వామి (65)ఈ రోజు కరోనాతో విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందారు. నేవెల్ డాక్‌యార్డులో పనిచేస్తూ నేవెల్ సివిలియన్ ఎంప్లాయిస్ యూనియన్ ఫౌండర్‌లలో ఒకరైన స్వామి గారు ఎంతో క్రమ శిక్షణ, నిజాయితీ, నిబద్ధత గల మనిషి. సిఐటియు, ఇతర ప్రజాతంత్ర కార్యాకలాపాల్లో ఎంతో చురుగ్గా పాల్గొంటూ కార్మికోద్యమానికి ఎంతో తోడ్పాటునిచ్చేవారు. ఆయన మరణం కార్మికోద్యమానికి తీరనిలోటు. సిఐటియు జిల్లా కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తోంది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం

### పరవాడ సెక్షన్ ఎఇ శేషసాయి వెల్లడి



పరవాడ : నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం ఏర్పాడుతుంది అని పరవాడ సెక్షన్ ఎఇ శేషసాయి తెలిపారు. గురువారము అయన విజయభాను ప్రతినిథితో మాట్లడుతూ జంగిల్ క్లియిరెన్స్ పనులు నిమిత్తము నేడు కలపాక, ఇ.బోనంగి,పి.బోనంగి,గొర్లివానిపాలెం, జాజులవానిపాలెం, దేశపాత్రునిపాలెం తథితర ప్రాంతాల్లో ఉదయం 6గంటలు నుండి మద్యహ్నాం 11గంటలు వరకు విద్యుత్ కు అంతరాయం ఎర్పాడుతుంది అని తెలిపారు. కావున వినియోగదారులు అందరూ గమనించాలనీ అని ఈ సందర్భంగా అయన కోరారు.

# సీజన్‌లో వేదించే జలుబు



వర్షాకాలంలో బాగా వేధించే సమస్య జలుబు, దగ్గు. ఏ వయసువారైనా వీటి బారిన పడకతప్పదు. ముఖ్యంగా వీటి కారణంగా పిల్లలు చాలా ఇబ్బంది పడతారు.దాదాపు రెండు వందల వైరస్‌లు కారణం. ఇన్నింటిలో ఏ ఒక్క వైరస్ వల్ల అయినా జలుబు రావచ్చు. అందుకని జలుబుకు సరైన మందు కనిపెట్టలేకపోయారు. విసిగించే జలుబు వల్ల మేలే ఎక్కువ ఉంది. వైరస్ శరీరంలోకి వెళ్లాక మనలోని వ్యాధి నిరోధక శక్తి వల్ల దానితో పోరాడటానికి యాంటీబాడీస్ తయారవుతాయి. ఇవి వ్యాధిని ఎదుర్కోవడానికి కావలసిన శక్తిని ఇస్తాయి. అందుకని జలుబు గురించి దిగులు చెందాల్సిన అవసరం లేదు. సాధారణంగా పుట్టిన నెల రోజుల వయసు నుంచే పిల్లలకు జలుబు రావడం మొదలవుతుంటుంది. మందులు వాడినా వాడకపోయినా ఏడు రోజుల్లో తగ్గిపోయే జలుబుకు ఎన్నో ఇతర కారణాలు ఉన్నాయి... ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి: జలుబు ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. పెద్దవాళ్లకు జలుబు ఉండి, పిల్లలకు దగ్గరగా లేదంటే వారి మీదనే దగ్గడం, తుమ్మడం చేస్తే వెంటనే అది పిల్లలకు వస్తుంది. వైరస్‌తో పాటు శుభ్రత లోపించడం దుమ్ము వల్ల కూడా జలుబు వస్తుంటుంది.


**ముక్కులో, గొంతులో** : ముక్కులో అడినాయిడ్స్, గొంతులో టాన్సిల్స్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు పిల్లలకు జలుబు ఎక్కువసార్లు వచ్చే అవకాశం ఉంది. అలాగే వీరిలో జలుబు తగ్గడానికి కూడా ఎక్కువ రోజులు పట్టవచ్చు. పెద్దలు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మడం వల్ల, అందులో ఉండే వైరస్ ఎక్కడైనా వ్యాపిస్తుంది. ఇలాంటి చోట ఉండే పిల్లలను జలుబు ఎక్కువగా వేధిస్తుంది. ఉమ్మి ద్వారా టి.బి., స్వైన్‌ఫ్లూ వంటి దీర్ఘకాలిక జబ్బులు వచ్చే ప్రమాదమూ ఉంటుంది. తల్లిపాలు తాగని పిల్లల్లో తరచూ జలుబే కాదు ఏ ఇన్ఫెక్షన్ అయినా ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయి. **ఎలాంటి నిబంధనలు లేవు** : జలుబుకి ఆహారం విషయంలో ఎలాంటి నిబంధనలు లేవు. అయితే ముక్కులు మూసుకుపోవడం వల్ల పిల్లలు సరిగా తినలేరు. అందుకని తక్కువ తక్కువ ఆహారాన్ని వీలె%నన్ని ఎక్కువసార్లు ఇస్తుండాలి. రెండు - మూడు గంటలకు ఓ సారి పాలిచ్చే తల్లులు పిల్లలకు జలుబు ఉన్నపుడు ఎక్కువ సార్లు ఇస్తుండాలి. పెద్దలు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మడం వల్ల, అందులో ఉండే వైరస్ ఎక్కడైనా వ్యాపిస్తుంది. ఇలాంటి చోట ఉండే పిల్లలను జలుబు ఎక్కువగా వేధిస్తుంది. ఉమ్మి ద్వారా టి.బి., స్వైన్‌ఫ్లూ వంటి దీర్ఘకాలిక జబ్బులు వచ్చే ప్రమాదమూ ఉంటుంది. జలుబు తగ్గకపోగా పిల్లలు గాలి తీసుకునేటప్పుడు, వదిలేటప్పుడు పిల్లికూతలుగా వినిపిస్తుంటాయి. ఎన్నో కారణాల వల్ల వచ్చే ఈ సమస్య నియంత్రణకు బ్రాంకోడయలేటర్ మందులు, నెబులైజేషన్లు అవసరం పడతాయి.పిల్లల్లో సాధారణంగా రెండు నెలలకోసారి జలుబు వస్తూనే ఉంటుంది. ఎదుగుదలలో ఎలాంటి సమస్యలు లేనప్పుడు ఎక్కువ సార్లు జలుబు చేసినా భయపడాల్సిన అవసరం లేదు. మందులు అక్కరలేదు: జలుబుకు ప్రత్యేకించి మందులు వాడాల్సి అవసరం లేదు. ముక్కులు మూసుకుపోయినప్పుడు మాత్రం సెలె%న్ డ్రాప్స్, జ్వరంగా ఉంటే పారాసిటమాల్ సిరప్ వైద్యుల సలహా మేరకు వాడాలి. జలుబు ఏడు రోజులకు కూడా తగ్గక ఇంకా కొనసాగుతూ ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. యాంటీబయాటిక్స్ వాడనవసరం లేదు. అయితే డాక్టర్ సలహా మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జలుబుకు ప్రత్యేకించి వ్యాక్సిన్లు ఏమీ లేవు. అయితే పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరగడానికి, ఇతర వ్యాధులు రాకుండా ఉండటానికి సమయానుకూలంగా వ్యాక్సిన్లు ఇప్పించడం నిర్లక్ష్యం చేయకూడదు. **వంటింటి చిట్కాలు:** వెల్లుల్లిని బాగా నలగొట్టి గంటకొకసారి బాగా వాసన పీలుస్తూ, అప్పుడప్పుడు కొన్ని వెల్లుల్లి రెబ్బలు నమిలి మింగాలి. ఇలా చేస్తూ ఉంటే కూడా జలుబు తగ్గుతుంది. ఒక టేబుల్ స్పూన్ తేనెలో హాఫ్ టేబుల్ స్పూన్ దాల్చిన చెక్క పొడిని కలిపి పడుకునేటప్పుడు తాగితే జలుబు ,దగ్గు నుంచి కొంతవరకు ఉపశమనం పొందవచ్చు. 2 లేదా 3 తులసి ఆకులను వాటర్ తో కలిపి చిన్న మంటపై కొంత సేపు ఉడక బెట్టి.. నీళ్లు చల్లారాక పుక్కిలిస్తే గొంతు నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.. తులసి, మిరియాలతో చేసే కషాయం జలుబు సమస్యను అదుపులో ఉంచుతుంది.

జలుబు, ముక్కుదిబ్బడ ఎక్కువగా ఉన్నప్పుడు కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్‌ను చేతి రుమాలుపై వేసి వాసన పీలుస్తూ ఉంటే ముక్కుదిబ్బడ తగ్గుతుంది.




# హైబీపీ తగ్గించే కిస్‌మిస్

ఎండుద్రాక్షలో విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. యాంటీయాక్సిడెంట్లు, పీచు వంటివి రక్తహీనతను దరిచేరనివ్వవు. ఎండుద్రాక్షలకు జీర్ణక్రియను మెరుగుపరిచే శక్తి ఉంది. వీటిని క్రమం తప్పకుండా రోజుకు ఆరు లేదా ఐదింటిని తీసుకుంటే.. చిన్న పేగులోని వ్యర్థ పదార్థాలను సులభంగా వెలివేసినవారమవుతాం. ఎండుద్రాక్షల్లోని పీచు కడుపులోని నీటిని పీల్చేస్తుంది. తద్వారా విరేచనాలు వంటి ఉదర సంబంధిత రుగ్మతలను దూరం చేస్తుంది. ఇవి రక్త హీనతకు మంచి మందుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా స్త్రీల కు ఇది ఎంతో ఉపయోగం. వీటిలో ప్రోటీన్లు, విటమిన్లు పుష్కలంగా ఉండటం ద్వారా బక్కపలచగా ఉన్నవారు తీసుకోవచ్చు. తద్వారా బరువు పెరుగుతారని న్యూట్రీషన్లు చెప్తున్నారు. క్రీడాకారులు తన శరీరానికి బలం చేకూర్చుకోవాలంటే.. ఎండుద్రాక్షల్ని తీసుకోవడం మంచిది. ఎండుద్రాక్షల్లోని ధాతువులు, కొలెస్టరాల్, విటమిన్లు, పీచు వంటివి శరీరానికి పోషకాలను అందిస్తాయి. వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. వీటిలోని యాంటీయాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలను దూరం చేస్తాయి. హైబీపీని నివారిస్తాయి. గుండెను పదిలంగా ఉంచుతాయి. ఎండుద్రాక్షల్లో పొటాషియం రక్తనాళ్లాల్లో ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా వీటిలో విటమిన్ బి కాంప్లెక్స్, ఐరన్ ఉండటం ద్వారా రక్తకణాల ఉత్పత్తికి ఎంతగానో ఉపకరిస్తాయి. ద్రాక్ష పండ్లను ఎండబెట్టినప్పుడు, ఎండు ద్రాక్ష తయారవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తిఅయ్యే ద్రాక్షలో 80 శాతం పంటను వైన్ తయారీలో వాడుతారు. ఏడు శాతాన్ని ఎండు ద్రాక్షగా మలుస్తారు. మిగిలిన, శాతాన్ని మాత్రమే తాజాగా తినడానికి గాని జ్యూస్ తీసి వాడుకోవటానికి గాని వాడుతారు. మంచి పోషకాహర విలువలు కలిగి ఉం టాయి. కొన్ని రకాల వ్యాధులు సోకినప్పుడు ఇవి ఉత్తమ ఆహారంగా ఉపయోగ పడుతాయి



సంతానం లేని స్త్రీలు కిస్‌మిస్ పండ్లు తింటే అండా శయములోని లోపాలు తొలగి సంతానము కలుగుతుంది. మహిళలు ప్రతిరోజూ కిస్‌మిస్ పండ్లు తినుటవలన యూరినల్‌లో ఆమోనియా పెరగకుండా రాళ్ళు చేరకుండా కాపాడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కిస్‌మిస్ పండ్లను తరుచుగా తినడం వలన శరీరములో పులుపును స్వీకరించే శక్తిగల ఆమ్లాలను సమానం చేసి జ్వరము రానీయకుండా చేస్తుంది. 200 మిల్లిగ్రాముల పాలతో 50 గ్రాముల కిస్‌మిస్ పండ్లు తినడం వలన నరాల నిస్సత్తువ, రక్తపోటు దీర్ఘకాల వ్యాధులు నయమవుతాయి. అలాగే రక్తం శుభ్రపడటానికి నరాలకు బలము చేకూరటానికి పది కిస్‌మిస్ పండ్లను నీళ్ళలోవేసి బాగా వుడకబెట్టి గుజ్జుగా వేసి తాగడం చేయాలని న్యూట్రీషన్లు సూచిస్తున్నారు. పిల్లలు రాత్రపూట పక్క తడుపుతుంటే వారికి వారంపాటు ప్రతిరోజూ రాత్రి రెండు ఎండు ద్రాక్ష పొలుకులను ఇవ్వండి. ఈ వారంలో వారికి చలవచేసే వస్తువులు, పెరుగు, మజ్జిగలాంటి పదార్థాలను ఇవ్వకండి. దీంతో పక్క తడిపే అలవాటునుంచి ఉపశమనం కలుగుతుంది. గొంతు వ్యాధితో బాధపడేవారు ఎండు ద్రాక్షను తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది.

ఎందుకంటే ఈ ఎండు ద్రాక్ష శరీరంలోని శ్వాసనాళికలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. దీంతో ఉపశనం కలుగుతుంది మలబద్ధకంతో బాధపడేవారు ప్రతిరోజూ రాత్రపూట పడుకునేముందు ఎండుద్రాక్షతోబాటు సోంపును కలిపి తీసుకుంటే మలబద్ధకంనుంచి ఉపశమనం కలుగుతుంది. ఎండు ద్రాక్షను బాగా వేడి చేసిన నీళ్ళలో నానబెట్టి తర్వాత పిల్లలకు ఇస్తే వారిలో జీర్ణశక్తి బాగా వృద్ధి అవుతుంది. కాకపోతే నానబెట్టే ముందు వీటిని పొడిగా చేయాల్సి ఉంటుంది.

# వంటిల్లే గృహ వైద్యశాల



మనలో పోపుల పెట్టె గురించి తెలియని వాళ్ళుండరు. మనం చిన్నప్పుడు పోపుల పెట్టెలో అమ్మ దాచుకున్న డబ్బులు నొక్కేయడం దగ్గర నుంచి మన జీవితంలో పోపుల పెట్టె పరిచయం అవుతుంది. మన పూర్వికులు మన వంటింట్లో ఏమేం ఉండాలో అవన్నీ ఒక పెట్టెలో ఉంచడం సాంప్రదాయం పెట్టారు. అంతే కాదు మనం పోపుల పెట్టె తీయగానే అందులో నుంచి వచ్చే వాసనే సగం మన రోగాలను నయం చేస్తుందట. ఇక తింటే మనం డాక్టర్‌కు దూరంగా ఉండవచ్చు. అసలు మన పోపులపెట్టెలో ఏమేం ఉంటాయో వాటి వల్ల ఉపయోగాలు తెలుసుకుందాం.

**1.ఆవాలు:**

ఆవాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరానికి కావలసిన విటమిన్లు వీటిలో ఉన్నాయి. కీళ్ళనొప్పులు, కండరాల నొప్పులు తగ్గిస్తుంది. శ్వాస అవరోధాలను దూరం చేస్తుంది.

**2.జీలకర్ర:**

జీర్ణశక్తిని బాగా పెంచుతుంది. దీనిలోని క్యూమిక్ డీహైర్ అనే పరిమళం లాలాజల గ్రంధులను క్రీయాశీలం చేస్తుంది. ఆకలిని పుట్టిస్తుంది. శ్వాసక్రియ వ్యవస్థను ఎలాంటి అంటురోగాలు సోకకుండా ఆరోగ్యంగా వుంచుతుంది.

**3.అల్లం:**

అజీర్ణ వ్యాధులకు అల్లం అద్భుతంగా పనిచేస్తుందని, ఉదర సంబంధ వ్యాధులకు అల్లాన్ని మించిన ఔషధం లేదని ఆయుర్వేదం గట్టిగా చెబుతోంది. వికారం, వాంతులు, విరోచనాలకు చెక్ పెడుతుంది. గర్భవతులలో ఉదయం పూట వికారాన్ని, కెమోథెరపీతో పాటు ఎన్నో కారణాలవలన వచ్చే కడుపునొప్పిని అల్లం నివారిస్తుంది.

**4.పసుపు:**

ఇక పసుపు గురించి చెప్పనవసరం లేదు. పసుపు యాంటి బయాటిక్ అని మనం ఎంతో నమ్మే విదేశీ శాస్త్రవేత్తలు కూడా చెప్పారు. పసుపు రక్త శుద్ధికి, కాలేయం, కంటి వ్యాధులకు, గాయాలు మానుటకు, వాపులతో కూడిన నొప్పులకు ఇలా ఎన్నో వాటికి ఔషధంలలో వాడతారు.

గోరువెచ్చని పాలలో చిటికెడు పసుపు పొడి వేసి ఉదయం, సాయంత్రం తాగితే జలుబు త్వరగా తగ్గుతుంది. పసుపును నీటిలో కలిపి ముద్ద చేసి లేదా లేత వేపాకు గుజ్జుతో కానీ కలిపి చర్మంపై రాస్తే చర్మ వ్యాధులు తగ్గుతాయి. బెణికినప్పుడు నొప్పికి, గాయాలకు, కీళ్లవద్ద కొంచెం వాపు, నొప్పికి సున్నం, పసుపు కలిపి తేలికగా రుద్దితే మంచి ఉపశమనం కలుగుతుంది.

**5.వెల్లుల్లి:**

పచ్చివెల్లుల్లి తినడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలో యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు కీళ్ళనొప్పుల్ని తగ్గిస్తాయి. ఆక్సీకరణ నుంచి శరీరంలోని కొవ్వును నివారించే కార్సినోజెనిక్ మిశ్రమ పదార్థాలు ఏర్పడే యాంటీ ఆక్సిడెంట్ ఇందులో మెండుగా వున్నాయి.

**6.దాల్చిన చెక్క:**

దాల్చిన చెక్కలో ప్రోటీన్లు, పీచు, ఐరన్, సోడియం, విటమిన్ సి ఇంకా ఎన్నో పోషక విలువలు ఉన్నాయి. దీనిలోని ఔషధ విలువల వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిపై ప్రభావం చూపుతూ, కొలెస్టాల్, ట్రెగ్లీసెరైడ్ స్థాయిని తగ్గిస్తుందని అధ్యయనాలు పేర్కొంటు న్నాయి.

**7.లవంగాలు:**

లవంగాలలోని యాంటీ బాక్టీరియల్ గుణాలు దంత రక్షణనిస్తాయి. నోటిని, శ్వాసను తాజాగా వుంచుతాయి. హృదయానికి ఆరోగ్యాన్నిస్తాయి. యాంటిసెప్టిక్, యాంటీబయోటిక్ ఔషధాలలో లవంగాలను ఉపయోగిస్తారు.

**8.నల్లమిరియాలు:**

ఘాటుగా వుండి నాలుకను చురుక్కుమనిపించే మిరియాలు జీర్ణక్రియకు తోడ్పడతాయి. ఆహారం తేలికగా జీర్ణం కావడానికి హైడ్రోక్లోరిక్ యాసిడ్ను విడుదల చేయమని ఉదరాన్ని ప్రేరేపిస్తాయి. బ్లాక్ కాఫీలో మిరియాలపొడి వేసుకుని తాగితే ఋతుక్రమ సమయంలో ఇబ్బందుల నుంచి ఉపశమనం ఇస్తుంది.

**9.కుంకుమ పువ్వు:**

ఇది చాలా ఖరీదైన సుగంధ ద్రవ్యం. దేశ విదేశాలలో ఆహార పదార్థాలలో రుచి, రంగు, సువాసనకోసం వాడే కుంకుమపువ్వులో క్యాన్సర్ నిరోధక గుణాలు వున్నాయి.

**10.ఏలకులు:**

ఊపిరితిత్తులలో కఫాన్ని కరిగించి, శ్లేష్మాన్ని తొలగించే శక్తి ఏలకులకు ఉంది. శ్వాస సంబంధిత ఇబ్బందులతో బాధపడే పిల్లలకు ఏలకులు వేసిన పాలను తాగించాలి. ఇవి జీర్ణక్రియ వ్యవస్థపై చక్కగా పనిచేస్తుంది. అజీర్ణం, కడుపు ఉబ్బరాన్ని తొలగిస్తుంది.

**11.మినప పప్పు:**

మినపప్పు వెన్ను పూసకు బలాన్నిస్తుంది. అంతే కాదు మినపప లో ఉండే విటమిన్లు, ప్రోటీన్స్ శరీరానికి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. ఎముకల బలానికి ఇవి ఉపయోగ పడతాయి.

**12.మెంతులు:**

మెంతులు మనందరికీ తెలిసిన ఔషధ దినుసు. ఇది శరీరంలో వేడిని ఉత్పన్నం చేసే ఒక చక్కని ఓషధి. కఫాన్ని వాతాన్ని తగ్గిస్తుంది.

మెంతులు మలబద్ధకం, అధిక కొలెస్టరాల్, షుగర్ వ్యాధి, అధిక బరువు సమస్యలను సమర్థవంతంగా తగ్గిస్తుంది. ప్రత్యేకమైన వాసన, శరీరాన్ని పోషించే తత్వం ఈ లక్షణాల వల్ల ఇది అతి ప్రభావవంతమైన, విలువైన ఓషధిగా ప్రసిద్ధి గాంచింది.


# కుడుములు తయారు చేయండిలా!



**కావాల్సిన పదార్థాలు:** రవ్వలా కొట్టిన బియ్యపు పిండి - రెండు కప్పులు, శనగపప్పు - అర కప్పు, నెయ్యి - ఒక స్పూన్, ఉప్పు, నీళ్లు - తగినంత.

**తయారుచేయు విధానం:** ముందుగా రాత్రిపూటే బియ్యం నానబెట్టుకొని తెల్లారాక మిక్సీలో రవ్వలా వేసుకోవాలి. అలాగే శెనగలను 15 నిమిషాలపాటు నానబెట్టుకోవాలి. తర్వాత స్టౌ మీద మందపాటి గిన్నె పెట్టి వేడయ్యాక, అందులో స్పూన్ నెయ్యి వేసి శనగపప్పును వేసి కొద్దిగా వేగనివ్వాలి. శనగపప్పు వేగాక వెంటనే నీళ్లు పోసి మరగనివ్వాలి. అందులో తగిన ఉప్పు వేసి, ఆ తర్వాత బియ్యపు పిండిని వేసి ఉండలు లేకుండా కలియబెట్టుకోవాలి. వెంటనే మూతపెట్టి 4-5 నిమిషాలు ఉక్కిరిపట్టాలి. నీరంతా పిండి పీల్చేసుకున్నాక స్టౌ మీద నుంచి దించేసుకోవాలి. ఆ పిండితో నచ్చిన సైజులో ఉండలు చేసుకోవాలి. వీటిని ఇడ్లీ ప్లేట్లలో పెట్టి 25 నిమిషాలు ఆవిరిపై ఉడకనివ్వాలి. అంతే కుడుములు రెడీ.

# స్వీట్ కార్న్ రైస్



మొక్కజొన్న గింజలు ఒక మంచి బలమైన ఆహార పదార్థము. దీని గింజలను పచ్చిగా గాని, కాల్చుకొని లేదా ఉడకబెట్టుకొని తింటారు. మొక్కజొన్న గింజలనుండి పేలాలు 'పాప్ కార్న్', 'కార్న్ ప్లేక్స్' తయారుచేస్తారు. లేత 'బేబీకార్న్' జొన్న కంకులు కూరగా వండుకుంటారు. మొక్కజొన్న పిండితో రొట్టెలు చేసుకుంటారు. కొంచెం వెరైటీగా వెజిటేబుల్స్ చేర్చి పాప్‌కార్న్ రైస్ రుచి చూడండి. పిల్లలకు, పెద్దలకు ఇష్టమైన స్వీట్ కార్న రైస్ టేస్టీ మరియు ఆరోగ్యం కూడా.

**కావలసిన పదార్థాలు:** మొక్కజొన్న గింజలు - 2 కప్పులు, క్యారెట్ - పావు కప్పు (చిన్న ముక్కలుగా కట్‌చేసుకోవాలి), పచ్చిబఠాణి- అర కప్పు, ఉల్లిపాయ- 1 (చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి), అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 4-6, నూనె - వేయించడానికి సరిపడా, జీలకర్ర - 1 టేబుల్ స్పూన్, పంచదార - 1 టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి తగినంత, భాస్మతి బియ్యం: 3 కప్పులు (ఉడికించిన అన్నం). జీడిపప్పు- 3 టేబుల్ స్పూన్లు, కిస్‌మిస్ - 2 టేబుల్ స్పూన్లు, కొబ్బరిపాలు - 3 కప్పులు.

**తయారుచేయు విధానం:** - బియ్యం కడిగి కొబ్బరి పాలలో అరగంట నానబెట్టిలి. తర్వాత కొబ్బరి పాలతో సహా బియ్యం వేసి అవసరమనుకుంటే కొద్దిగా నీళ్లు కలిపి మూతపెట్టి పది నిమిషాలు ఉడకనివ్వాలి. ఇప్పుడు మూతతీసి ఉప్పు వేసి కలిపి, అన్నం ఉడికేంతవరకు ఉంచి స్టౌ కట్టేయాలి.

- తర్వాత పాన్‌లో నూనె వేసి వేడయ్యాక అందులో జీలకర్ర వేసి చిటపటలాడాక, అందులో ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.

- తర్వాత అందులో పంచదార వేసి కరగనివ్వాలి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి రెండు నిమిషాల పాటు తక్కువ మంటలో వేయించుకోవాలి.

- తర్వాత పచ్చిమిర్చి, క్యారెట్, పచ్చిబఠాణీ, స్వీట్ కార్న్ (మొక్కజొన్న గింజలు) ఒక దాని తర్వాత ఒకటి వేసి బాగా వేయించి కొద్దిసేపు మూతపెట్టి, ఆవిరి మీద ఉడికించుకోవాలి.

- తర్వాత మూత తీసి వెజిటేబుల్స్ ఉడికాయో లేదా చూసుకొని తర్వాత ఉడికించిన అన్నం అందులో కలుపుకొని బాగా మిక్స్ చేయాలి.

- చివరగా వేయించుకొన్న జీడిపప్పు, కిస్‌మిస్‌ను గార్నిష్ చేసి వేడివేడిగా సర్వ్ చేయాలి.

## తగు జాగ్రత్తలు తీసుకుంటేనే కోవిడ్ రెండోదశ కట్టడి

### గీతం వెబ్‌నార్‌లో నీతి అయోగ్ సిఇఓ అమితాబ్




సాగర్‌నగర్ : ప్రస్తుతం దేశంలో కోవిడ్ రెండవదశ ఉధృతంగా ఉందని ప్రజలందరూ మాస్క్‌లు విధిగా ధరించడంతో పాటు పరీక్షలు చేయించుకోవడం, పాజటివ్‌గా నిర్ధారణ అయితే ఐసోలేషన్‌లో ఉంటు డాక్టర్ సలహలు పాటించడం ద్వారా వైరస్ వ్యాప్తిని కట్టడి చేయివచ్చునని నీతి అయోగ్ సిఇఓ అమితాబ్ కాంత్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో గురువారం నిర్వహించిన వెబ్‌నార్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశ ప్రజలు వైరస్ నిబంధనల పాటించడం పట్ల క్రమశిక్షణతో పాటు ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమానికి సహకరించడం అవసరమన్నారు. దీనిద్వారా వైరస్ వల్ల మరణాలు తగ్గుతాయన్నారు. కోవిడ్ సమయంలో దేశంలోకి ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానించడం సముచిత నిర్ణయమేనని ఆయన పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ నినాదం ద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థను పరిరక్షించే ప్రయత్నం జరుగుతోందని ఆయన తెలిపారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనక దేశంలోని 1.25 బిలియన్ ప్రజల భవిష్యత్తు ముడిపడి ఉందని అందుకే ప్రతిదీ జాగ్రత్తగా ఆలోచన చేయాల్సి వస్తోందన్నారు.

కార్యక్రమానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ విజిటింగ్ ఫ్యాకల్టీ నిధి రజ్దాన్ సంధానకర్తగా వ్యవహరించారు.

# పారదర్శకంగా టెండర్ల నిర్వహణ ప్రక్రియ

### - విద్యార్థుల సమక్షంలో టెండర్లు ఖరారు - నాణ్యతలకు అత్యధిక ప్రాధాన్యం కల్పన

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




ఆంధ్రవిశ్వవిద్యాలయం : పారదర్శకంగా టెండర్ల నిర్వహణ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. గురువారం వర్సిటీ హాస్టల్స్‌కు సంబంధించిన వివిధ వస్తువులు సరఫరా, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వస్తువులకు సంబంధించిన టెండర్లను ఖరారు చేశారు. పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన టెండర్ల ప్రక్రియలో విద్యార్థులకు సైతం అవకాశం కల్పించారు. వారి సమక్షంలో ఇ టెండర్లను ఖరారు చేశారు. టెండర్ వేసిన వారిని, విద్యార్థులను, సంబంధిత చీఫ్ వార్డెన్లతో వీసీ సమావేశం నిర్వహించారు. వస్తువుల నాణ్యతలో రాజీ పడరాదన్నారు. విద్యార్థులకు అవసరమైన ఆహార పదార్థాలు సకాలంలో, పూర్తి నాణ్యతతో అందించాలని టెండరు దారులకు స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎటువంటి సమస్య ఎదురైన తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. హాస్టల్స్ నిర్వహణలో విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలను ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

### కుంభమేళా... 5రోజులు..

# 1700మందికి కరోనా!



దేహ్రాదూన్: ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో జరిగిన కుంభమేళాలో కరోనా బుసలు కొట్టింది. ఐదు రోజుల వ్యవధిలోనే అక్కడ 1701మంది కరోనా బారిన పడినట్టు అధికారులు వెల్లడించారు. కుంభమేళా జరిగిన ప్రదేశంలో ఏప్రిల్ 10 నుంచి 14 వరకు మొత్తంగా 2,36,751 శాంపిల్స్ పరీక్షించగా..1701మందికి పాజిటివ్‌గా తేలిందని అధికారులు తెలిపారు. భక్తజనంతో పాటు పలువురు సాధువులకు ఆర్టీ పీసీఆర్, ర్యాపిడ్ యాంటీ జెన్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఇంకా కొన్ని ఆర్టీ పీసీఆర్ పరీక్షల నివేదికలు రావాల్సి ఉందని తెలిపారు. దీంతో కరోనా బాధితుల సంఖ్య 2వేలకు చేరే అవకాశం ఉందని హరిద్వార్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ శంభూకుమార్ ఝా వివరించారు. కరోనా కేసులు నానాటికీ రెట్టింపు స్థాయిలో వస్తున్నందున దేశం మరోసారి ఆంక్షల వలయంలోకి జారుకుంది. ఈ మహమ్మారి కట్టడికి ఇప్పటికే కొన్ని ఆంక్షలు అమలు చేస్తున్నప్పటికీ మరింత ఉగ్రరూపం దాల్చుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వాలు పట్టుబిగించేలా గట్టి చర్యలు ప్రారంభించాయి.

### విమానయానంపై బెంగాల్

# కొత్త మార్గదర్శకాలు



కోల్‌కతా: దేశంలో కొవిడ్ ఉద్ధృతి ధాటికి పశ్చిమ్‌బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయ విమాన ప్రయాణాలపై నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చే ప్రయాణికులు విధిగా ఆర్‌టీ-పీసీఆర్ టెస్టు చేయించుకోవాలని సూచించింది. బోర్డింగ్‌కు 72 గంటలకు ముందుగా ఈ టెస్టు చేయించుకోవాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన ధ్రువీకరణ పత్రం(నెగిటివ్ రిపోర్టు) చూపిస్తేనే విమాన ప్రయాణానికి అనుమతిస్తామని పేర్కొంది. అలాగే బెంగాల్ నుంచి వెళ్లే ప్రయాణికులకూ ఇదే నియమం వర్తిస్తుందని వివరించింది.

# నీట్-పీజీ పరీక్షలు వాయిదా



దిల్లీ: దేశంలో కరోనా ఉధృతి దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 18న జరగాల్సిన నీట్ పీజీ మెడికల్ ఎంట్రన్స్ పరీక్షను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. కరోనా మహమ్మారి శరవేగంగా వ్యాపిస్తున్న వేళ ఆఫ్‌లైన్‌లో ఈ పరీక్షలు నిర్వహించనుండటంపై ఆందోళన వ్యక్తమవుతున్న నేప థ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ ఈ పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు ట్విటర్‌లో వెల్లడించారు. యువ వైద్య విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. కరోనా పరిస్థితిని బట్టి ఈ పరీక్షకు కొత్త తేదీని తర్వాత వెల్లడిస్తామన్నారు. మరోవైపు, కరోనా వైరస్ రెండో విజృంభణ నేపథ్యంలో నీట్ పీజీ పరీక్షలను వాయిదా వేయాలంటూ సుప్రీం కోర్టులో వైద్యుల బృందం గురువారం పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# రాళ్లదాడి పేరుతో చంద్రబాబు సానుభూతి డ్రామా

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



తిరుపతి: చంద్రబాబుపై రాళ్ల దాడి అవాస్తవమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు ఆరోపణలు అసత్యమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనే తమ అభ్యర్థిని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. "రాళ్లదాడి అంతా బూటకమని తేలింది. ఆ పేరుతో చంద్రబాబు సానుభూతి డ్రామా ఆడారు. టీడీపీ మూతపడటం ఖాయం. అచ్చెన్నాయుడు వ్యాఖ్యలపై చంద్రబాబు ఏం జవాబు చెబుతారని" మంత్రి పెద్దిరెడ్డి ప్రశ్నించారు.

తిరుపతి ప్రజలను ఓటు అడిగే హక్కు చంద్రబాబుకు లేదని.. మతాన్ని రెచ్చగొట్టేలా బీజేపీ వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు. లబ్ధిదారులే తమకు ఓట్లు వేయాలనుకుంటున్నారని.. వాలంటీర్లను ప్రభావితం చేయాల్సిన అవసరం లేదని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.

# 34వ వార్డులో పర్యటించిన జివిఎంసి మేయర్, కమిషనర్





విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎం.ఎల్.ఎ. వాసుపల్లి గణేష్ కుమార్, కమిషనర్ డా. జి. సృజన సంయుక్తంగా నాలుగవ జోన్ పరిధిలోని 34వ వార్డులో గల కొబ్బరితోట పరిసర ప్రాంతాలలో గురువారం 34వ వార్డు కార్పొరేటరు, మరియు సంబంధిత అధికారులతో కలసి పర్యటించారు. ఆయా ప్రాంతాలలో గల ప్రజలతో మేయర్ మరియు కమిషనర్ మాట్లాడుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంగుండా వెళ్తున్న ప్రధాన మురుగు నీటి కాలువలో చెత్తను తొలగించడాన్ని పరిశీలిస్తూ ఈ కాలువలో భూ గర్భ మురుగు నీరు పైపుల ద్వారా కలుస్తున్నదీ లేనిదీ, పరిశీలించాలని పర్యవేక్షక ఇంజినీరును ఆదేశించారు. కాలువలో యంత్రములు దిగేందుకు మట్టికి బదులు ర్యాంపు నిర్మించాలని సూచించారు. చాలాకాలం క్రితం గృహ నిర్మాణ పథకంలో నిర్మించిన ఇండ్ల కోలనీ కు రిపేర్లు చేపెట్టే నిమిత్తం అంచనాలు తయారు చేయాలని, ప్రజలు చేసిన విన్నపములు మేరకు కొబ్బరితోట పరిసర ప్రాంతాలలో ముఖ్య కూడలిలో సి.సి. కెమేరాలు ఏర్పాటు చేయాలని, భూ గర్భ డ్రైనేజి వ్యవస్థ మెరుగుపరచాలని, త్రాగు నీరు కలుషితం అవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని, శాసన సభ్యులు సూచన మీదట మేయర్ అధికారులను ఆదేశించారు. చిన్న చిన్న వీధి సందులలో ప్రజలు చూపిన ఎలెక్ట్రికల్ సమస్యలను త్వరితగతిన తీర్చాలని, విద్యుత్ స్తంభాలు మార్పు, వీధి లైట్ల వంటి ఏర్పాట్లుకు తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కార్యనిర్వాహక ఇంజినీరును ఆదేశించారు.

వీధులలో శిధిలావస్థలో గల మురుగునీటి కాలువలకు మరమ్మత్తులు చేపట్టడం లేదా కాలువలు నూతనంగా నిర్మించడం వంటివి చేయాలని నాలుగవ జోన్ కార్యనిర్వాహక ఇంజినీరును ఆదేశించారు. కొబ్బరితోటలో గల సామాజిక మరుగుదొడ్లను వాడుకలో లేనందువలన వాటిని తొలగించి, ఆ స్థలంలో సామాజిక భవనాన్ని నిర్మించాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. కొబ్బరితోట ప్రాంతానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్ గా నామకరణం చేయడానికి తగు చర్యలు చేపట్టాలని వార్డు కార్పొరేటర్ సూచించిన మీదట, తగు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. దిడ్డి జగన్నాధం కళ్యాణ మండపం గల స్థలంలో ఒక అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మించుటకు గాను అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చేయాలని, ఇంకా ఏమైనా స్థలం మిగిలితే ఆ స్థలంలో కళ్యాణ మండపం నిర్మాణానికి తగు ప్రతిపాదనలు పరిశీలించాలని సిటీ ప్లానర్ ను ఆదేశించారు. 34వ వార్డులో చెత్త సేకరణ విధానంపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గృహాల నుండి చెత్తను తడి-పొడి చెత్తగా వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందిస్తున్నామని స్థానిక ప్రజలు బృందానికి తెలిపారు. కొబ్బరితోట ప్రాంతం మురికివాడ ప్రాంతమైనందువలన ఆయా ప్రాంత ప్రజలకు మలేరియా దోమ తెరలను అందించడానికి తగు చర్యలు చేపట్టాలని చీఫ్ మెడికల్ ఆఫీసరును ఆదేశించారు. కాలువలో చెత్త వేయకుండా ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని కమిషనర్ శానిటరీ ఇన్ స్పెక్టర్ కు సూచించారు.

ఈ పర్యటనలో 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి, జివిఎంసి ప్రధాన ఇంజినీరు ఎం. వెంకటేశ్వర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసరు ఆఫ్ హెల్త్ కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, సిటీ ప్లానర్ ప్రభాకర్, నాలుగవ జోనల్ కమిషనర్ ఫణిరాం, ఎ.డి.హెచ్. ఎం.దామోధర రావు, పర్యవేక్షక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరు, నాలుగవ జోన్ ఇంజినీరింగు సిబ్బంది, శానిటరీ సూపెర్వైజర్, శానిటరీ ఇన్ స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# వైఎస్ షర్మిల దీక్ష భగ్నం.. అరెస్టు



హైదరాబాద్ : తెలంగాణలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని.. ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిల చేపట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేశారు. ఈరోజు ఉదయం ఇందిరాపార్కు వద్ద ఆమె దీక్ష చేపట్టారు. అయితే ఒక్కరోజుకే అనుమతి ఉందని.. దీక్ష విరమించాలని పోలీసులు షర్మిలకు సూచించారు. అయినా షర్మిల దీక్ష కొనసాగించడంతో ఆమె దీక్షను భగ్నం చేశారు.

**తెలంగాణలో మళ్లీ పాదయాత్ర చేస్తా: షర్మిల**

ఇందిరా పార్కు వద్ద దీక్ష భగ్నం చేసిన అనంతరం అక్కడనుంచి లోటస్‌పాండ్‌కు నడిచి వెళ్లేందుకు షర్మిల యత్నించారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్‌పై పోలీసులు ఆమెను అడ్డుకుని అరెస్టు చేశారు. అక్కడి నుంచి షర్మిలను పోలీసు వాహనంలోనే లోటస్‌పాండ్‌కు తరలించారు. అక్కడ తన నివాసం ముందు ఏర్పాటు చేసిన వేదికపై దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కార్యకర్తలను వదిలిపెట్టే వరకు మంచి నీళ్లు కూడా ముట్టుకోనని చెప్పారు. ఇంకోసారి తనపై చేయి పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ క్రమంలో సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఆమె నినాదాలు చేశారు. తెలంగాణకు ఏదో ఒక రోజు ముఖ్యమంత్రిని అవుతానని షర్మిల వ్యాఖ్యానించారు. బంగారు తెలంగాణ తనతో సాధ్యమని.. రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ పాదయాత్ర చేస్తానని ఆమె ప్రకటించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com